జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 16 సంచిక 131 విశాఖపట్నం బుధవారం 03 జనవరి 2024 8 పేజీలు వెల : 5.00

Ph : 7660027682

SNEHA MACS LTD

"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED"

స్నేహ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్

మీ డిపాజిట్ 7 సం॥లకే రెట్టింపు (Double)

మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువుకు, పెళ్ళికోసం కానుకగా

5 సం.ల ఫిక్స్‌డ్ డిపాజిట్‌పై 12% వడ్డీ

గత 20 సం॥లుగా సమాజ మార్పు కోసం కంపెనీకి వచ్చే లాభాలను పేద ప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ SOCIAL ENGINEERING చేస్తున్నాం

H.NO. NO. 6-2-19/3/12, 3rd Floor, Doulat Plaza, Lakdikapool, Hyderabad, Telangana.
Email : snehamacsltd@gmail.com

# ముహూర్తం ఫిక్స్?!

## రేపు కాంగ్రెస్‌లోకి షర్మిల



అమరావతి: వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు, ఏపీ సీఎం జగన్ సోదరి షర్మిల ఈ నెల 4న కాంగ్రెస్‌లో చేరబోతున్నట్టు కచ్చితమైన సమాచారం అందుతోంది. ఈ నెల 4వ తేదీన వైఎస్ షర్మిల ఢిల్లీకి వెళ్లనున్నారని సమాచారం. అదే రోజు వైఎస్సార్‌టీపీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసి.. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సమక్షంలో షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు టాక్. ఆమెతో పాటు సుమారు మరో 40 మంది నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉంది.

తెలంగాణలో ఈమధ్య జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్ పార్టీని ఓడించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకుంది. ఆ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్న షర్మిల కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించారు. మంగళవారం ఉదయం షర్మిల తన పార్టీ నేతలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌లో వైసిపీ విలీనంపై చర్చించారు. విలీనానికి అందరూ మద్దతు ప్రకటించడంతో ఆమె రేపు ఢిల్లీకి వెళ్లనున్నారు.. కాంగ్రెస్ పెద్దలను ఆమె కలువనున్నారు.. అక్కడే విలీన ప్రకటన చేయనున్నారు కాగా, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వడంపై షర్మిల మాట్లాడుతూ కేసీఆర్ 9 ఏళ్ల పాలనలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయారని విమర్శించారు. అందుకనే ఆయన మళ్లీ అధికారంలోకి రాకూడదని కోరుకున్నట్టు తెలిపారు. తాను పోటీ చేస్తే 55 నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌పై ప్రభావం చూపుతుందని, అదే జరిగితే తిరిగి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందన్న ఉద్దేశంతో కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించినట్టు తెలిపారు. కాగా, షర్మిల కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోబోతున్నారన్న వార్త ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో హీట్ పెంచింది. కాగా, కాంగ్రెస్ లో షర్మిల చేరిన వెంటనే ఎపి కాంగ్రెస్ పగ్గాలు అధిష్టానం అప్పగించే అవకాశాలు కనిపిస్తున్నాయి..

**ఇడుపులపాయకు టూర్?**

వైఎస్సార్టీపీ అధ్యక్షురాలు షర్మిల కుటుంబ సమేతంగా కడప జిల్లాలోని ఇడుపులపాయకు వెళ్లారు. ఇడుపులపాయలో ఉన్న తన తండ్రి వైఎస్సార్? ఘాట్?ను దర్శించుకున్నారు. తన కుమారుడు రాజారెడ్డి వివాహం సందర్భంగా శుభలేఖలను తండ్రి సమాధి వద్ద ఉంచి ప్రార్థన చేశారు. అదేవిధంగా అట్లూరి ప్రియతో షర్మిల కుమారుడు రాజారెడ్డి వివాహం జరగనుంది. ఈ నెల 18న నిశ్చితార్థ వేడుక ఉంటుందని ఫిబ్రవరి 17న వివాహ వేడుక జరగనుంది ఈ నేపథ్యంలో కాబోయే వధూవరులు, కుటుంబ సభ్యులతో కలిసి షర్మిల ఇడుపులపాయకు వెళ్లారు. వివాహ ఆహ్వాన తొలి పత్రికను తన తండ్రి సమాధి వద్ద ఉంచి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. మరోవైపు, అమెరికాలో ఉన్నత విద్యాభ్యాసం చేసిన రాజారెడ్డి, ప్రియ చాలా కాలంగా ప్రేమలో ఉన్నట్టు తెలుస్తోంది. వీరి ప్రేమను ఇరు కుటుంబాల పెద్దలు అంగీకరించారు. ఇరు కుటుంబాల అంగీకారంతో వీరి వివాహం జరుగుతోంది.

# మా ప్రధాన ఎజెండా అనగారిన వర్గాలకు..

# రాజ్యాధికారమే

## ఆల్ తెలుగు ప్రజాపార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కటికల శివ భాగ్యారావు

### నిస్వార్థ, పారదర్శక రాజకీయాలను మా పార్టీ ఆవలంభిస్తుంది

### పేదలకు సంక్షేమం ఫలాలు దక్కాలి.. రాష్ట్రం అభివృద్ధి చెందాలి

### రాష్ట్రంలో గుడిసె అనేదే లేని గ్రామం నా కల

### దీనిని మా పార్టీ సాకారం చేస్తుంది

హైదరాబాద్ ( ప్రజాపాలన ప్రతినిధి ) : ప్రజల్లో ఆర్థిక అసమానతలు తొలగించడం కోసం, అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలను అమలు చేయాలి,, అదేవిధంగా దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రస్థానంలో ఉంచడం కోసం అభివృద్ధి పథకాలను అమలు చేయాలి. నేడు చేపట్టిన అభివృద్ధి పనులు భావితరాలకు ఆర్థిక వనరులుగా ఉపయోగపడాలి. బీసీ ని ముఖ్యమంత్రిని చేసి, అణగారిన వర్గాలకు రాజ్యాధికారం లక్ష్యంతో ఆల్ తెలుగు ప్రజాపార్టీ ముందుకు వెళ్ళుతుంది అని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కటికల శివ భాగ్యారావు పేర్కొన్నారు. మంగళవారం ప్రజాపాలన ప్రతినిధి తో మాట్లాడారు. అందులో కొన్ని ముఖ్యాంశాలు ....

1.విలేకరి ప్రశ్న : **నేటి పాలిటిక్స్ లో పాదయాత్ర చేయడం జనాల్లోకి వెళ్లడం సర్వసాధారణమైంది. మీరు అలాంటి ఆలోచన ఏమైనా చేస్తున్నారా...?**



డాక్టర్ కటికల శివ భాగ్యారావు : పేదల బాధలు తెలుసు, రాష్ట్రంలో నెలకొన్న దుర్భరమైన పరిస్థితులపై అవగాహన ఉంది. వాటిని తెలుసుకోవడం కోసం నేను ప్రత్యేకంగా పాదయాత్ర చేయవలసిన అవసరం లేదు. తెలుగుదేశం, జనసేన, వైయస్సార్సీపి పార్టీల నాయకులు గోల్డ్ స్పూన్ ఫీడింగ్ తో పుట్టిన వాళ్ళు వారికి ప్రజా సమస్యలు తెలియవు కాబట్టి పాదయాత్రలు చేశారు. కానీ పాదయాత్ర ద్వారా ప్రజల యొక్క ఇబ్బందులు తెలుసుకుని వారు ఏం చేశారు. ఎక్కడవేసిన గొంగడి అక్కడే అన్నట్టు ప్రజా సమస్యలు అలాగే ఉన్నాయి. నా పరిస్థితి అది కాదు. నేను సమస్యల లో నుంచే పుట్టాను. కడు పేదవాడు అవస్థ ఎలా ఉంటుందో నాకు తెలుసు . ఎటువంటి ఇబ్బందులు పడతారో తెలుసు. వాళ్ల ఆర్థిక స్థితిగతులను ఎరిగినవాడిని. నేను ఇచ్చినటువంటి తొమ్మిది ప్రగతి వరాలు 12 గ్యారంటీలతో ప్రజలు మమ్మల్ని ఆదరిస్తారని పూర్తి విశ్వాసం ఉంది ఇప్పటికే మా కేడర్ గ్రామ గ్రామాన బలోపేతమై ఉంది

**2. విలేకరి ప్రశ్న : మీరు ప్రజల కోసం ఏమైనా సేవా కార్యక్రమాలు చేశారా?**

డాక్టర్ కటికల శివ భాగ్యారావు : నేను విద్యార్థి దశ నుంచి కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ వస్తున్నాను ఒక ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ కూడా స్నేహ క్లబ్ అనే సంస్థను స్థాపించి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం ఈ స్నేహ క్లబ్ ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ హాస్టల్ లో విద్యార్థిని విద్యార్థులకు బుక్స్ పంపిణీ కావచ్చు లేదా వారికి స్కూల్ యూనిఫామ్స్ అలాగే వారి ఉన్నతి చదువుల కోసం చాలా కార్యక్రమాలు చేపట్టాం గ్రామాలలో మహిళలకు మైక్రోఫైనాన్స్ ద్వారా తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతున్నాం.. మా తల్లి గారి పేరు మీద కటికల కాంతమ్మ మెమోరియల్ స్కూల్ స్థాపించి దాని ద్వారా కూడా పేద విద్యార్థులకు విద్యనందిస్తూ మెరిట్ విద్యార్థులకు ప్రోత్సకాలిస్తూ వారి ఉన్నత విద్యకు దోహదపడుతున్నాం ఈ జగన్మోహన్ రెడ్డి గాని అలాగే టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గాని ఈ జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్ గానీ ఎటువంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నారో మనం చూస్తూనే ఉన్నాం ఛరిష్మాని అడ్డం పెట్టుకుని ఒకళ్ళు తండ్రి పొజిషన్ ని అడ్డం పెట్టుకొని మరొకరు ఒకరు స్థాపించిన పార్టీని లాక్కుని ఇంకొకరు దొడ్డి దారిన వచ్చి రాజకీయాల పేరిట వ్యాపారాలు చేస్తున్నారు ఆస్తులు కూడగట్టుకుంటున్నారు నేను అలా కాదు ఈ సమస్యల్లోనే పుట్టి పేదోడి ఆకలి రుచి తెలిసిన వాడిని అందుకే పేదవాడికి ఏమి కావాలో అది చేయడానికి నేను పార్టీ పెట్టాను తప్ప ఈ ప్రజలను దోచుకుని ఆస్తులు కూడగట్టాలని కాదు

(మిగతా 2లో..)

### మున్సిపల్ కార్మికులతో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చలు విఫలం

# సమ్మె యథాతథం



అమరావతి : తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికులతో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చలు మరోసారి విఫలమయ్యాయి. రెగ్యులర్ చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కార్మికులు కోరగా ఆర్థిక ఇబ్బందుల కారణంగా సాధ్యం కాదని మంత్రులు తేల్చి చెప్పారు.. చర్చల అనంతరం మంత్రి ఆదిమూలపు సురేష్ మీడియాతో మాట్లాడారు. "నాన్ పీహెచ్‌సీ కేటగిరీ ఉద్యోగులకు రూ.6వేల ఆక్యుపేషనల్ హెల్త్ అలవెన్స్ ఇస్తామని వివరించాం. స్కిల్డ్, అన్ స్కిల్డ్ సిబ్బంది విషయంలో కొన్ని సమస్యలు తలెత్తాయి. రోస్టర్, పీఎఫ్ ఖాతాలు, ఎక్స్‌గ్రేషియా అంశాలను పరిష్కరిస్తామని చెప్పాం. మరికొన్ని అంశాలపై మరోమారు చర్చలు జరుపుతాం. అప్పటివరకు సమ్మె విరమించాలని కోరుతున్నాం. సమ్మె ప్రభావం కేవలం 50 మున్సిపాలిటీల్లో మాత్రమే ఉంది. ఇబ్బందులు ఉన్న చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశాం" అని మంత్రి వివరించారు..

**సమ్మె యథాతథం**

ప్రభుత్వంతో చర్చలు పూర్తిగా విఫలమయ్యాయి. బేసిక్ వేతనం ఇవ్వకపోతే సమ్మెపై పునరాలోచనలేదు. కార్మికుల సమ్మె యథాతథంగా కొనసాగుతుంది. మా ప్రధాన డిమాండ్‌పై ప్రభుత్వం చర్చించలేదు. (మిగతా 2లో..)

# విధులలో చేరకుంటే తొలగింపే..

### ఆంగన్వాడీలకు అల్టిమేటమ్



విజయవాడ : అంగన్‌వాడీలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అల్టిమేటం జారీ చేసింది. సమ్మె పేరుతో విధుల కానీ వారిపై చర్యలు తీసుకుంటామని ప్రకటించింది. విధులకు హాజరుకానీ అంగన్‌వాడీల వివరాలు సేకరించాలని సంబంధిత శాఖ అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వం అల్టిమేటం జారీ చేయడంపై అంగన్‌వాడీలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. కాగా, జీతాలు పెంచాలంటూ గత 20 రోజులుగా అంగన్‌వాడీలు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తోన్న విషయం తెలిసిందే. ఇప్పటికే అంగన్‌వాడీలు ప్రభుత్వంతో ఓసారి చర్చలు జరపగా అవి విఫలం అయ్యాయి. అంగన్వాడీలు మళ్లీ సమ్మె బాటపట్టారు. దీంతో రాష్ట్రంలోని బాలింతలు, గర్భిణీలు, శిశువులు ఇబ్బంది పడుతున్నారని.. దీంతో విధులకు హాజరుకావాలని ప్రభుత్వం ఇవాళ అల్టిమేటం జారీ చేసింది. తక్షణం విధుల్లోకి రాకుంటే ఉద్యోగం తొలగించేందుకు వెనుకాడబోమని ప్రభుత్వ హెచ్చరించింది..

## భూకంపం వల్ల 48 మంది మృతి



టోక్యో : సోమవారం ప్రపంచమంతా న్యూఇయర్ వేడుకలు జరుగుతుంటే.. ఒక్క జపాన్‌లో మాత్రం విషాదం చోటుచేసుకుంది. కొత్త ఏడాది ప్రారంభం రోజునే 7.5 తీవ్రతతో భారీ భూకంపం సంభవించింది. గంటల వ్యవధిలోనే తీవ్రస్థాయిలో భూప్రకంపనలు సంభవించడంతో వేలాది ఇళ్లు, ప్రధాన రహదారుల ధ్వంసమయ్యాయి. ఇక ఈ భూకంపం వల్ల 48 మంది మృతి చెందారని స్థానిక అధికారులు వెల్లడించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. కాగా, విపత్తు అధికారులతో సమావేశం అనంతరం జపాన్ ప్రధానమంత్రి ఫుమియో కిషిడా మాట్లాడుతూ.. 'భూకంపం వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. ఎన్నో భవనాలు కూలిపోయాయి. విపత్తు వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేశాము. (మిగతా 2లో..)

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)

BENEFITS

- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

Schedule of Interest Rates on Fixed & R.D.Accounts

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 91 Days - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days - 1 Year | 9.25% | 9.75% |
| 1Year - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | 12.00% | 12.50% |
| Saving Bank A/C | 5.00% | 5.00% |
| Recurring deposit | 6.00% | 6.50% |

Money Multiplier Scheme

Your valuable money is Double in 7 Years

Minimum 10,000/- and above

SPS

సంవత్సరానికి 11.00%వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ

| | |
|---|---|
| రూ. 1,00,000/- | రూ. 11,000/- |
| రూ. 5,00,000/- | రూ. 55.000/- |
| రూ. 10,00,000/- | రూ. 1,10,000/- *షరతులు వర్తిస్తాయి |

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 చింతలపూడి : 7660027675

తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 పొన్నూరు : 9618444604

ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016

తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు , దౌలత్‌ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.

E-mail:snehamacsltd@gmail.com

## రోటరీ క్లబ్ సేవలు ప్రశంసనీయం

### వృద్ధాశ్రమ నిర్వాహకులు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ సత్రం మల్లేశ్వరరావు



వేటపాలెం, జనవరి 02, ప్రజాపాలన : రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల వారు నిరంతరం నిర్వహిస్తున్న సామాజిక సేవలు ప్రశంసనీయమని,సామాజిక సేవా దృక్పథం కలిగిన అసిస్టెంట్ గవర్నర్ డి.వి.సురేష్ కుమార్తె జన్మదిన సందర్భంగా, వృద్ధాశ్రమంలో వేడుకలు, అన్నదానం నిర్వహించడం అభినందనీయమని, వృద్ధాశ్రమ నిర్వాహకులు,రిటైర్డ్ ప్రిన్సిపాల్ సత్రంమల్లేశ్వరరావు అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ దోగుపర్తి వెంకట సురేష్ కుమార్తె యశశ్రీ కుసుమవల్లి పుట్టినరోజు సందర్భంగా, వేటపాలెం మండలం, దేశా యిపేట పంచాయతీ పరిధిలోని, నీలకంఠపురం అనాధ వృద్ధాశ్రమంలో వృద్ధులకు, పండ్లు, స్వీట్స్, పంపిణీ చేసి, అన్నదానం చేశారు.యశశ్రీ కుసుమవల్లి అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో కలకాలం సంతోషంగా ఉండాలని, రోటరీ సభ్యులు, ఆశ్రమ నిర్వాహకులు, వృద్ధులు ఆశీర్వదించారు.కార్యక్రమంలో రోటరీ ప్రతినిధులు మామిడాల శ్రీనివాసరావు, చీరాల కృష్ణమూర్తి, పోలుదాసు రామకృష్ణ, డి.వి.సురేష్, సత్రం మల్లేశ్వరరావు, లేళ్ల విశ్వేశ్వరరావు తదితరులు, ఆశ్రమ నిర్వాహకులు, సిబ్బంది, రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధికి కేంద్రప్రభుత్వ చేయూత ఉంటుంది:

### కేంద్ర మత్స్యశాఖ మంత్రి పర్షోత్తమ్ రూపాల




చీరాల, జనవరి 02, ప్రజాపాలన : రాష్ట్ర అభివృద్ధికి, తీర ప్రాంతాలలో అభివృద్ధి పనులకు, మత్స్యకారుల అభ్యున్నతికి, కేంద్ర ప్రభుత్వ చేయూత ఎప్పుడూ ఉంటుందని, కేంద్ర మత్స్యశాఖ మంత్రి పర్షోత్తమ్ రూపాల స్పష్టం చేశారు.చీరాల మండలం, వాడరేవు గ్రామంలో సాగర పరాక్రమ ఫేస్‌లో భాగంగా,మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి, కేంద్ర మత్స్యశాఖ మంత్రి పర్షోత్తమ్ రూపాల ముఖ్య అతిధి గా హాజరయ్యారు. చీరాల శాసనసభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి, రాజ్యసభ సభ్యులు, వైసిపి జిల్లా అధ్యక్షులు మోపిదేవి వెంకటరమణ,రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్‌రావు లు, బాపట్ల జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషాతో కలిసి, కేంద్ర మంత్రి పర్షోత్తమ రూపాలకి ఘన స్వాగతం పలికి, మర్యాద పూర్వకంగా అత్యంత ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్.డి.ఓ.సరోజినీ, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాస రావు, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, వైసిపి చీరాల మండలం పార్టీ అధ్యక్షులు ఆసాది అంకాళ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎరిపిల్లి రమణ, అక్కల శ్రీనివాసరెడ్డి, మచ్చా సువార్త , నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



వేటపాలెం, జనవరి 02, ప్రజాపాలన : వేటపాలెం మండలం, కొత్తపేట పంచాయతీ పరిధిలోని, ఏకేపీ అండ్ పీకే జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో,కారంచేడు ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో, నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభిం చింది. ఎల్వి ప్రసాద్ కంటి హాస్పిటల్ కారంచేడు వారిచే మంగళవారం ఉచితంగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కంటి సమస్యలతో వచ్చిన వారికి, ఎల్వీ ప్రసాద్ హాస్పిటల్ సిబ్బంది పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ చేసి అవసరమైన వారికి, త్వరలో కళ్ళజోళ్ళు పంపిణీ చేయడం జరుగుతుందని, మరికొందరికి ఉచిత వైద్య శిబిరాల ద్వారా, కంటి ఆపరేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఏకేపీ అండ్ పీకే ఎయిడెడ్ జూనియర్ కళాశాల కరెస్పాండెంట్ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ ఎస్.శైలజా వాణి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, కారంచేడు ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె విచ్ఛిన్నానికి ప్రత్యామ్నాయాలు

# పాలకులు చేస్తే పాలకులకు ప్రత్యామ్నాయం ప్రజలే చూస్తారు

### 2024 కొత్త సంవత్సరంలో భవిష్యత్తు ప్రజా ఉద్యమాలదే

### చెప్పులు కుడుతూ తమ నిరసన తెలిపిన కార్మికులు

### సిపిఎం పట్టణ కార్యదర్శి కె.శ్రీనన్న



బద్వేల్ ప్రజా పాలన ప్రతినిధి:1వ తేది సోమవారం నాడు కార్మికులకు జగనన్న ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మె 7రోజులో భాగంగా బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ ఏ ఎంప్లాయిస్ యూనియన్( సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ మున్సిపల్ కార్యాలయం వద్ద చెప్పులు కుడుతూ తమ నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి కె.శ్రీనన్న మాట్లాడుతూ....ఆనాడు మున్సిపల్ కార్మికులను పొగడ్తలతో ముంచెత్తిన పాలకులు నేడు వారిపై దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటని,పారిశుధ్య కార్మికులకు లక్ష రూపాయలు జీతం ఇచ్చిన తక్కువేనని మాట్లాడిన జగన్మోహన్ రెడ్డి గారు నేడు వేతనాల పెంపుపై పెదవి విరచడం శోచనీయమని, సమాన పనికి-సమాన వేతనం ఇవ్వాలని కోర్టులు తీర్పునిచ్చిన ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, కార్మికుల అంటే లెక్కలేదు కోర్టు తీర్పులు అన్న లెక్కలేదు ఇచ్చిన హామీలను నెరవేర్చే చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదని, పైపెచ్చు అందరికీ వేతనాలు పెంచేసామని ప్రజలను పక్కదారి పట్టించడం సూచనియమన్నారు, కొంతమందికి వేతనాలు పెంచి సంక్షేమ పథకాల్లో కోత పెట్టి కార్మికులను సర్కారు మోసగించిందని, పని భారం పెంచి కార్మికుల నడ్డి విరిచిందని ఎన్నికలకు ముందు పర్మినెంట్ చేస్తామని మాట ఇచ్చి నేడు విస్మరించిందని, రెగ్యులైజ్ చేయమని అడిగితే నేరమని సమ్మెను పరిష్కారం చేయాల్సిన ప్రభుత్వం విచ్ఛిన్నం చేయడంపై దృష్టి పెట్టిందని కార్మికులపై కక్ష సాధిస్తుందని ఇవేమీ తెలియనట్లు ముఖ్యమంత్రి నటిస్తున్నారని ఇలా నిరంకుశ చర్యలు చేపట్టిన ప్రభుత్వాలు కాలగర్భంలో కలిసిపోయాయని కార్మిక హక్కులను హరిస్తున్న ప్రభుత్వం కార్మికులకు అండగా నిలుస్తున్న కమ్యూనిస్టులపై దుష్ప్రచారం చేయడం తగదని పేదలకు కార్మికులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం కార్మికుల వెన్ను విరడం దుర్మార్గమని అండగా నిలిచే వారిపై బురద చల్లటం అమానుషమని కార్మిక హక్కులు హరించడంలో మోడీ జగన్ ప్రభుత్వాలు రెండు ఒకే బాటలో ప్రయాణిస్తున్నయని కార్మిక చట్టాలను కార్మిక కోడ్ ల పేరుతో మోడీ ప్రభుత్వం హరిస్తుందని 2023 వ సంవత్సరం కార్మిక ప్రజా ఉద్యమాలతో ముగిస్తుందని, 2024వ సంవత్సరం కార్మిక నిరసనలతో ప్రారంభమవుతుందని, కనీసం కొత్త సంవత్సరంలోనైనా ప్రభుత్వం కార్మికుల సమ్మెకు ముగింపు పలికి కోర్కెలు అంగీకరించాలని లేనియెడల ఉద్యమాలను ఉధృతం చేయడం తప్ప మరో మార్గం లేదని కొత్త సంవత్సరంలో కార్మిక ఉద్యమాలు విజయం సాధిస్తాయని ప్రజల అండతో ముందుకు సాగుతాయని విధానాల మార్పుపై పోరు సాగిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యులు గౌతమి, పట్టణ అధ్యక్షురాలు అనంతమ్మ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని, వడ్డెర వృత్తిదారుల సంఘం పట్టణ నాయకులు గంప సుబ్బరాయుడు, సిఐటియు పట్టణ నాయకులు రాజగోపాల్, యూనియన్ పట్టణ అధ్యక్షులు పులి శ్యాం ప్రవీణ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు దియ్యాల హరి, ఉపాధ్యక్షులు దియ్యాల దేవమ్మ, గంటా శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి దియ్యాల నాగేంద్రబాబు, కార్యదర్శులు నాగరపు సత్యరాజు, బద్వేల్ ప్రవీణ్ కుమార్, నేలటూరు పాలయ్య, కోశాధికారి కాలువ శివకుమార్ కమిటీ సభ్యులు పద్మిశెట్టి రామయ్య, ఇండ్ల చంద్రశేఖర్, తేళ్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మా ప్రధాన ఎజెండా అనగారిన

# వర్గాలకు.. రాజ్యాధికారమే

(మొదటి పేజీ తరువాయి)

3.విలేకరి ప్రశ్న : **ఇప్పుడున్న ప్రభుత్వాలు కూడా సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజలకు విరివిగా అందిస్తున్నాయి. మీరు కొత్తగా సంక్షేమ పథకాలు ఇవ్వాల్సిన అవసరం ఉందంటారా?**

డాక్టర్ కటికల శివ భాగ్యారావు : ఇప్పుడు ఇస్తున్నటువంటి సంక్షేమ పథకాలు అట్టడుగున ఉన్నటువంటి పేదవాడికి చేరడం లేదనేది నా భావన, అలా వెళ్ళినట్లయితే ఈ 75 సంవత్సరాల నుంచి సంక్షేమ పథకాలు ఇచ్చుకుంటూనే వస్తున్నారు మరి పేదవాడు పేదవాడు గానే ఉన్నాడు. ఎక్కడ చూసినా గ్రామాల్లో పూరి గుడిసెలు అలాగే ఉన్నాయి. ఈ ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు ద్వారా ప్రజలు చాలా అభివృద్ధి చెందారు అనే మత్తులో వీరు ఉన్నారు తప్ప పేదవాడు పేదవాడు గానే ఉన్నాడు గుడిసెలో ఉన్నాడు ఊరి గుడిసెల్లోనే మగ్గిపోతున్నాడు. నిజంగా ఈ ప్రభుత్వాలు పేదవాడి కోసమే పుట్టుంటే ఈరోజు ఈ ఆర్థిక అసమానతలు ఉండే వి కావు నాలాంటి వాడు రాజకీయ పార్టీ పెట్టాల్సిన ఆవశ్యకత కూడా ఉండేది కాదు పేదవాడికి సేవ చేయాలనే సత్ సంకల్పం తోటే మా పార్టీ పుట్టింది మా సంక్షేమ పథకాలు ఏవైతే ఉన్నాయో ప్రజలకు పని కల్పించి దాని ద్వారా వచ్చే ఆదాయంతో వాళ్లు ఆర్థికంగా బలోపేతం అవుతారు. మా మేనిఫెస్టో చూడండి ఒక ఆధార్ కార్డుతో పదివేల నుంచి పది లక్షల వరకు పావలా వడ్డీకే రుణాలు ఇస్తామంటున్నాం. సన్న చిన్న కారు రైతులు భూమిలేని పేదలకు మూడు ఎకరాల భూమి పంచుతాం అంటున్నాము . అలాగే కుటీర పరిశ్రమని ప్రోత్సహించి నైపుణ్యత శిక్షణ శిబిరాల ద్వారా వారికి ట్రైనింగ్ ఇచ్చి వారికి ఉద్యోగం వచ్చేవరకు వారు ఎంచుకున్న రంగంలో వారిని తీర్చిదిద్దడం రాష్ట్రంలో ఎక్కడా కూడా లేదు. నిరుద్యోగం అనేది లేకుండా చేస్తామని మేనిఫెస్టోలో చెప్పాం. దాన్ని తూచా తప్పకుండా ఆచరించి చూపిస్తామని ఆయన తెలిపారు.

## మున్సిపల్ కార్మికులతో

## రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చలు విఫలం

(మొదటి పేజీ తరువాయి)

సమాన పనికి సమాన వేతనం అని వైకాపా మేనిఫెస్టోలో ఉందని చెప్పినా మంత్రులు పట్టించుకోవడం లేదు. ఉద్యమాన్ని అణచి వేస్తామని ప్రభుత్వం చూస్తే కుదరదు. చెత్త పన్ను, విద్యుత్ ఛార్జీలు, ఆస్తి పన్ను పెంచారు. కార్మికులకు మాత్రం వేతనాలు ఇవ్వడానికి డబ్బులు లేవా? మున్సిపాలిటీల్లో నీరు, పారిశుధ్య సేవలు నిలిపివేస్తాం. నిరసన తెలియజేస్తున్న కార్మికులను అరెస్టు చేస్తారా?11 వ పీఆర్సీలో కనీస వేతనాన్ని ప్రభుత్వం నిలిపివేసింది..పారిశుధ్య పరిస్థితుల పట్ల మేమే ఆందోళన చెందుతున్నాం" అని మున్సిపల్ కార్మికుల సంఘం నేత ఉమామహేశ్వరావు తెలిపారు.

## భూకంపం వల్ల 48 మంది మృతి

(మొదటి పేజీ తరువాయి)

విపత్తు బాధితులను రక్షించడానికి మేము అన్ని చర్యలు తీసుకుంటున్నాము.' అని ఆయన అన్నారు. ఇక ఈ భూకంపం వల్ల వాజిమాలో ఏడు అంతస్తుల భవనం కూలిపోయినట్లు ఏరియల్ న్యూస్ ఫుటేజ్ చూపించింది. సహాయక చర్యలు మంగళవారం కూడా కొనసాగుతున్నాయని వాజిమా అగ్నిమాపక అధికారి తెలిపారు.

# ఆపరేషన్ ఆంధ్రా...!

విజయవాడ, జనవరి 2, :రాజకీయాలనేవి ఇట్లానే ఉంటాయి అనుకోవద్దు. ఇలా సాగితేనే అవి రాజకీయాలు అవుతాయని భ్రమ పడొద్దు. శాశ్వత శత్రువులు ఉండన్నట్టే.. శాశ్వత మిత్రులు కూడా ఉండరు. మొత్తానికి అదొక మాయా చదరంగం. వచ్చే పావులు వస్తూనే ఉంటాయి. పోయే పావులు పోతూనే ఉంటాయి. ఇక్కడ కిరీటాలు మాత్రమే శాశ్వతం.. పదవులు కాదు అని కేజీఎఫ్‌బి2 సినిమాలో హీరో అన్నట్టు.. రాజకీయాల్లో కూడా అలానే ఉంటుంది. ప్రస్తుతం ఏపీలో ఎన్నికల వాతావరణం నెలకొంది కాబట్టి.. ఎత్తులు, పొత్తులు, కూడికలు, తీసివేతల కార్యక్రమం జోరుగా సాగుతోంది. సాధారణంగా ఎన్నికలంటే వ్యూహ ప్రతి వ్యూహాలు కామన్. 2019తో పోలిస్తే ఆంధ్ర ప్రదేశ్లో ఎన్నికల వాతావరణం పూర్తిగా మారిపోయింది. ఎందుకంటే నాడు చేయి చేయి కలిపి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నవారు నేడు బద్ధ శత్రువులుగా మిగిలిపోయారు. నాడు బద్ధ శత్రువులుగా ఉన్నవారు నేడు మిత్రులు అయిపోయారు. 2019 ఎన్నికల్లో ప్రస్తుత అధికార వైఎస్ఆర్ సీపీ తరఫున జగన్ సోదరి షర్మిల విస్తృతంగా ప్రచారం చేశారు. కానీ ఎక్కడ తేడాలు కొట్టాయో తెలియదు.. మొత్తానికి అన్నతో విడిపోయి తెలంగాణలో తన తండ్రి పేరుతో ఒక పార్టీని ప్రారంభించారు. పాదయాత్ర నిర్వహించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తానని ప్రకటించారు. పార్టీ కార్యాలయం కూడా ప్రారంభించారు. కానీ చివరికి అనూహ్యంగా అక్కడి నుంచి ఆమె వైదొలిగారు. అన్ని రోజులపాటు తనతో నడిచిన కార్యకర్తల ఆశలను అడియాసలు చేశారని ఆరోపణలు ఉన్నాయి. అయితే ప్రస్తుతం ఏపీలో టిడిపి, జనసేన కలిసి పోటీ చేస్తున్నాయి. కూటమిలో బిజెపి కూడా కలుస్తుందని తెలుస్తోంది. అయితే అన్నింటికీ మించి ఆశ్చర్యం కలిగించే విషయం ఏంటంటే.. ఏపీలో కాంగ్రెస్ సారథ్య బాధ్యతలు షర్మిలకు అప్పగించబోతున్నారని.. ఆమె ద్వారా జగన్మోహన్ రెడ్డికి చెక్ పెడతారని.. చంద్రబాబు బలంగా ఉన్నప్పుడు, పవన్ కళ్యాణ్ బలంగా కనిపిస్తున్నప్పుడు.. షర్మిలను రంగంలోకి ఎందుకు దించాలి అనేది సర్వసాధారణంగా మెదులుతున్న ప్రశ్న. పైగా ఏపీ లో జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి, ఈసారి ఆయన ఓడిపోక తప్పదు.. అని ఓవర్గం మీడియా రాస్తోంది. అంతేకాదు జగన్ చేసిన ప్రతి పనిని కూడా భూతద్దంలో పెట్టి చూస్తోంది. మరి అలాంటి మీడియా.. పవన్ కళ్యాణ్, చంద్రబాబు పొత్తు ఎందుకు నచ్చుతోంది? సరే వారు రాజకీయ నాయకులు కాబట్టి పొత్తులు పెట్టుకుంటారు.. మరి అలాంటప్పుడు జగన్మోహన్ రెడ్డిని అత్యంత హీనంగా చిత్రీకరించడం దేనికి.. ఒకవేళ ప్రభుత్వ విధానాల్లో తప్పులు ఉంటే కచ్చితంగా రాయాల్సిందే. ఇలాంటి ధర్మాన్ని టిడిపి, జనసేన విషయంలో కూడా పాటించాల్సిందే కదా. మరి దానిని ఆ మీడియా ఎందుకు పాటించడం లేదు?ఒకవేళ షర్మిల ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు స్వీకరిస్తే అది ఎవరికి నష్టం? ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలిపోతుంది. అది అంతిమంగా జగన్మోహన్ రెడ్డికే లాభం చేకూర్చుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. జగన్ మీద విజయం సాధించేందుకు అటు పవన్, చంద్రబాబు బలం సరిపోవడం లేదు కాబట్టే షర్మిలను ప్రయోగిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే జగన్ గతంలో కడప ఎంపీ సీటు నుంచి పోటీ చేసినప్పుడు తన బాబాయిని కాంగ్రెస్ పార్టీ పోటీలో నిలబెట్టింది. అప్పుడు దాదాపు 5 లక్షల ఓట్ల మెజారిటీతో ఆయన గెలిచారు. అంతేకాదు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సోనియాగాంధీని ఎదిరించారు. 2014 ఎన్నికల్లో ప్రతిపక్ష స్థానంలో ఉన్నప్పుడు.. తన పార్టీలో ఉన్న 23 మంది ఎమ్మెల్యేలను చంద్రబాబు నాయుడు టిడిపిలోకి తీసుకున్నప్పుడు కూడా పెద్దగా రెస్పాండ్ కాలేదు. 2014 ఎన్నికల ఫలితాలు సందర్భంగా 'ఇప్పుడు చంద్రబాబు నాయుడు మమ్మల్ని కొట్టారు, మేము తీసుకున్నాం. రేపటి నాడు మేము రేపటి నాడు మేము కూడా అంతే బలంగా కొడతామని' ఆ రోజే ప్రతిజ్ఞ చేశారు. అన్నట్టుగానే 2019 ఎన్నికల్లో 151 సీట్లు గెలిచి, టిడిపి చరిత్రలోనే దారుణమైన ఓటమిని ఆయన రుచి చూపించారు అంటే ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డికి సానుకూల వాతావరణం ఉందని కాదు.. కాకపోతే ఆయనను ఓడించేందుకు ప్రత్యర్థులు వేసే పాచికలే ఆయనను గెలిపించే విధంగా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ప్రస్తుతం టిడిపి, జనసేన కూటమిలోకి బిజెపి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. బిజెపి ఉన్న కూటమిలోకి కాంగ్రెస్ ఎలాగూ రాదు.. అలాంటప్పుడు ప్రభుత్వ వ్యతిరేక ఓటును అటు కూటమి, ఇటు కాంగ్రెస్ పంచుకుంటే అంతిమంగా లాభం జరిగేది జగన్మోహన్ రెడ్డికే కదా.. పైగా జగన్మోహన్ రెడ్డి ఎవరి మాట వినే రకం కాదు. అతనికి ఏది అనిపిస్తే అదే చేస్తాడు. ఇందులో రెండవ దానికి తావులేదు. మరి త్వరలో ఏపీలో జరగబోయే ఎన్నికల్లో ప్రతిపక్షాలు ఐక్యంగా ఉన్న దానినిబట్టే విజయావకాశాలు ఆధారపడి ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. మరి జగన్ మోహన్ రెడ్డిని ఓడించడానికి ఎలాంటి ప్రయత్నాలు చేస్తారు? కూటమి లోకి కాంగ్రెస్ పార్టీని ఆహ్వానిస్తారా? లేక బిజెపిని అలానే ఉంచుతారా? అనేవి తేలాల్సి ఉంది.

## 22 రోజులుగా ఆందోళన చేస్తుంటే సీఎం జగన్ పట్టించుకోకపోవడం దారుణం




నూజివీడు, జనవరి 02, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు పట్టణ పరిధిలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ చేపట్టిన నిరవదిక నిరసన దీక్షలు మంగళవారం నాటికి 22వ రోజుకు చేరుకున్నాయి. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ (సిఐటియు అనుబంధం) నాయకురాలు శ్యామలాదేవి మాట్లాడుతూ 22 రోజులుగా ఆందోళన చేస్తుంటే సీఎం జగన్ ఉలుకు పలుకు లేకుండా ఉండడం దారుణం అన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎన్నాళ్ళయినా సమస్య పరిష్కారం అయ్యేవరకు ఆందోళన చేస్తామన్నారు. నేడు పెరిగిన ఉప్పు, పప్పు, వంట నూనెలు, బియ్యం సామాన్యులు గా కొనుగోలు చేసే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం జగన్ ఎన్నో వర్గాల ప్రజలకు ఆర్థిక సాయం అందిస్తున్నారని, తాము అంగనవాడి సెంటర్లను నమ్ముకుని దశాబ్దాలుగా కుటుంబాలను వదులుకొని విధులు నిర్వర్తిస్తుంటే కనికరం చూపకపోవడం బాధ కలిగిస్తుందన్నారు. ఇప్పటికైనా సీఎం జగన్ వాస్తవాలను తెలుసుకొని అంగన్వాడీల దీన గాథలను విని తక్షణమే కనీస వేతనం 26,000 నెలకు ఇవ్వాలని, ఇచ్చిన హామీ మేరకు తమను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాట్యూటీ, భీమా సౌకర్యాలతో పాటు మృతి చెందిన సిబ్బంది కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం అందించాలని కోరారు. న్యాయమైన తమ సమస్యల పోరాటం విజయం సాధించే వరకు కొనసాగుతుందని స్పష్టం చేస్తున్నారు.

## సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఆందోళన చేస్తాం



నూజివీడు, జనవరి 02, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు మున్సిపల్ కార్యాలయం ఎదుట పారిశుద్ధ్య కార్మికులు తలపెట్టిన నిరవధిక నిరసన కార్యక్రమాలు మంగళవారం నాటికి ఎనిమిదవ రోజుకు చేరుకున్నాయి. పారిశుద్ధ్య కార్మిక నాయకురాలు జయలక్ష్మి మాట్లాడుతూ సిఎం జగన్ ఇచ్చిన హామీ మేరకు కార్మికులను తక్షణమే పర్మినెంట్ చేయాలన్నారు. గ్రాట్యూటీ, పెన్షన్, భీమా సౌకర్యాలు కల్పించాలన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఆందోళన చేస్తామన్నారు. పాదయాత్ర సమయంలో నేటి సిఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను మరిచి నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం సబబు కాదన్నారు. కరోనా కష్టకాలంలోనూ ప్రాణాలకు తెగించి వీధి వీధి పరిశుభ్రం చేసి అందరి ఆరోగ్య, ప్రాణాల పరిరక్షణకు కృషి చేశామన్నారు. ఆనాడు పారిశుద్ధ్య కార్మికులకు ఎంత ఇచ్చినా తక్కువేనని సెలవిచ్చిన జగన్ మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఇప్పటికైనా స్పందించి తక్షణమే పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేసి, కనీస వేతనాలను అందించాలని డిమాండ్ చేశారు.

## భిక్షాటన చేసి నిరసన తెలియజేసిన మునిసిపల్ కార్మికులు



చీరాల, జనవరి 02, ప్రజాపాలన : మున్సిపల్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ, మున్సిపల్ కార్మి కులు సీఐటీయూఆధ్వర్యంలో, రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారంకి 8వ రోజు చేరుకున్న నేపథ్యంలో, 8వ రోజు సమ్మెలో భాగంగా, చీరాలలో మున్సిపల్ కార్మికులు భిక్షాటన చేసి నిరసన తెలియజేశారు.సమ్మెకు ఏఐటీయూసీ కి సంబంధించిన కార్మికులు మద్దతు తెలియజేసి, బుధవారం నుండి వారు కూడా సమ్మెలో పాల్గొననున్నట్లు తెలియజేశారు.ఏఐటీయూసీ నాయకులు మాల్యాద్రి, మేరమ్మ, ప్రజాసంఘాలనాయకులు జె.కుమార్, టి.విజయ్, జి.ఇమ్మానియేలు తదితరులు మద్దతు తెలిపారు.కార్యక్రమంలో సిఐటియు చీరాల పట్టణ అధ్యక్షులు ఎన్.బాబూరావు,మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చీరాల పట్టణ అధ్యక్షులు నూతలపాటి రాజు, కార్యదర్శి ఎండ్లూరు సింగయ్య, కోశాధికారి మానికల శంకర్, బడుగు కుమారి, గూడూరు కోటేశ్వరమ్మ, వై.సంధ్య, బి.విజయమ్మ, శిరీషా, తిరుపతమ్మ, యశోద, సుబ్బమ్మ, ఆంజనేయులు, రేణుమాలనసాగ రాజు, గూడూరు శిరీష, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాకుళం డిసెంబర్ 31 ఒక్క రోజే 6 కోట్ల మద్యం అమ్మకాలు




శ్రీకాకుళం ప్రజాపాలన ప్రతినిధి: శ్రీకాకుళం జిల్లాలో నూతన సంవత్సర వేడుకలకు మద్యం అమ్మకాలు జోరుగా జరిగాయి. డిసెంబర్ 31 రాత్రి ఒక్కరోజే 6.04 కోట్ల రూపాయల మద్యం అమ్మకాలు జరిగినట్లు ఎచ్చర్ల ఐఎమ్ఎల్ డిపో మేనేజర్ సుబ్బారావు తెలిపారు. 2022 డిసెంబరు 31 రోజు 5.85 కోట్లు మద్యం అమ్మకాలు జరుగగా, ఇప్పుడు 2023 డిసెంబరు 31 రోజు 6.04 కోట్లు అంటే 18.51 లక్షలు అదనంగా మద్యం అమ్ముడు అయినట్లు డిపో మేనేజర్ సుబ్బారావు తెలిపారు.

## బాబు తోనే అభివృద్ధి సాధ్యం: కస్టర్ ఇంచార్జ్ కన్నబాబు



గోకవరం ప్రజాపాలన జనవరి 2 తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు,జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ ఉమ్మడి మేనిఫెస్టోని ప్రజలకు వివరించిన తెదేపా క్లస్టర్ 2 ఇంచార్జ్ కన్నబాబు మంగళవారం గోకవరం మండలం కృష్ణునిపాలెం గ్రామంలో బాబు షూటింగ్ భవిష్యత్తు గ్యారెంటీ నిర్వహించిన. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ మహాశక్తి కార్యక్రమం ద్వారా ప్రతి మహిళకు మేలు జరుగుతుందని ఆడబిడ్డ నిధి పథకం ద్వారా 18 సంవత్సరాల నుండి ప్రతి ఆడపిల్లకు 59 సంవత్సరాల వచ్చేవరకు నెలకి 1500 చొప్పున నగదు జమ అవుతుందని,తల్లికి వందనం ద్వారా ఇంట్లో ఎంతమంది చదువుకున్నా పిల్లలందరికీ సంవత్సరానికి 15000 రూ.లు చెప్పున అందించడం జరుగుతుందని, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం తెలిపారు. ప్రతి రైతుకు సంవత్సరానికి 20వేల రూ.లు రైతు భరోసా ఇవ్వబడునని, యువగళం ద్వారా నిరుద్యోగులకు నెలా 3000 రూ.లు అందించబడునని, పెరిగిన గ్యాస్ ధరలు దృష్టిలో ఉంచుకొని దీపం పథకం ద్వారా సంవత్సరానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇవ్వబడతాయని, ఇంటింటికి ఉచితంగా మంచినీటి కుళాయి కలెక్షన్లు ఇవ్వబడతాయని కన్నబాబు ప్రజలకు వివరించారు.

## అందరికీ అందుబాటులోకి ఆధునిక వైద్యం

### హాస్పటల్ ఎండీ డాక్టర్ మొవ్వ పద్మ వెల్లడి



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి:- సూ ర్యారావుపేట లోని కాళేశ్వంరావు రోడ్డులో సెంటినీ సిటీ హాస్పటల్ నందు మంగళవారంనాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. క్రిటికల్ కేర్ సర్వీసులు, పల్మనాలజీ, కార్డియాలజీ, మెడికల్ గ్యాస్ట్రో, సర్జికల్ గ్యాస్ట్రో, న్యూరాలజీ, న్యూరో సర్జరీ, జనరల్ మరియు లేపరోస్కోపీ సర్జరీ సేవలు ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. విలేకరుల సమావేశంలో హాస్పటల్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ మొవ్వ ఆనంద్, డైరెక్టర్ మొవ్వ విష్ణు, హాస్పటల్ సీఈవో సి.ఎల్.ఎన్.రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పల్మనాలజీ విభాగం నందు డాక్టర్ కె.అనీల్కుమార్, డాక్టర్ ఎస్.వి.శివప్రసాద్ రెడ్డి, క్రిటికల్ కేర్కు డాక్టర్ కొత్తపల్లి రామ్కుమార్, డాక్టర్ పి.కళ్యాణ్కుమార్, డాక్టర్ బి.జి.జస్వంత్ చౌదరి, కార్డియాలజీ విభాగం నందు డాక్టర్ నరాలశెట్టి అనీల్కుమార్, డాక్టర్ జె.నాగేశ్వరరావు, గ్యాస్ట్రో విభాగం నందు డాక్టర్ వీర అభినవ్ చింతా, న్యూరాలజీ విభాగానికి డాక్టర్ నవీన్ తోట, డాక్టర్ ఎల్.వి.రాంబాబు, జనరల్ మరియు జి.ఐ. సర్జరీలకు డాక్టర్ శ్రీహర్ష మానేపల్లి, ఎనస్థీషియా విభాగానికి డాక్టర్ సాయి, రేడియాలజీ విభాగానికి డాక్టర్ పవన్కుమార్ పొలగాని నేతృత్వం వహిస్తున్నారని వెల్లడించారు.

## భూ హక్కులను హరించే నల్ల చట్టాలను రద్దు చేయాలి



నూజివీడు, జనవరి 02, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు పట్టణంలో ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ -2022 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ న్యాయవాదుల ఆందోళన మంగళవారం కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది వైయస్ దొరై మాట్లాడుతూ పేదల భూ హక్కులను హరించే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్-2022 అనే నల్లచట్టం తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన చేస్తున్న ఈ ఆందోళనకు అన్ని పక్షాలు మద్దతు ఇవ్వాలని కోరారు. చట్టం రద్దయ్యే వరకు ఆందోళన చేస్తామన్నారు. ప్రజలందరికీ ఈ నల్లచట్టంపై అవగాహన కలిగించే విధంగా న్యాయవాదులంతా నడుం బిగించినట్లు తెలిపారు. ఈ ఆందోళనకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు నివ్వాలన్నారు. ప్రభుత్వం దిగివచ్చి ఈ చట్టాన్ని రద్దు చేసే వరకు ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేస్తున్నారు.

## వలంటీర్లు ఇంటికి వచ్చి పింఛన్ అందిస్తుండడంతో లబ్ధిదారులుఆనందంగా ఉన్నారు: సామినేని ప్రసాద్ బాబు



జగ్గయ్యపేట జనవరి 2 ప్రజా పాలన ప్రతినిధి రాష్ట్ర ప్రభుత్వం మూడు వేల రూపాయలకు పెంచిన పెన్ష న్ల ను మంగళవారం వైసీపీ నాయకులు సామినేని వెం కటకృష్ణ ప్రసాద్ చేతుల మీదగా లబ్ధిదారులకు అంద జేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినె ల ఒకటో తారీకున వాలంటీర్లు ఇంటికి వచ్చి మరి పె న్షన్లు అందజేయడం వల్ల లబ్ధిదారులు సంతో షంగా ఉన్నారని కార్యాలయాలు చుట్టూ తిరగకుండా వారి వద్దకే పెన్షన్ కానుక అందజేయడం మంచిపరిణామం అని ఆయన పేర్కొన్నారుముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం పె న్షన్లను పెంచి అవ్వాతాతలు,వితంతువులకు అంద జేస్తున్నట్లు తెలిపారు.గత టీడీపీ పాలనలో ఎవరైనా పింఛన్‌దారుడు మృతిచెందితేనే కొత్త పెన్షన్ మం జూరయ్యేదన్నారు.నేడు జగనన్న పాలనలో అర్హతే ప్రామాణికంగా అర్హులందరికీ పింఛన్లు అందుతు న్నా యన్నారు. నేడు రాష్ట్ర వ్యాప్తంగా 1.18 లక్షల మంది కి నూతన పెన్షన్లు మంజూరు అవ్వగా అందులో వ త్సవాయి మండలానికి 163 పెన్షన్లు మంజూరయ్యా యని తెలిపారు. వత్సవాయి మండల వ్యాప్తంగా సు మారుగా 8,000 మంది పెన్షన్ లబ్ధిదారులు ఉండగా నెలకు 3 కోట్ల అవ్వ తాతలకు పెన్షన్ మొదటి తారీకు నే అందివ్వడం జరుగుతుందని, దేశంలో అత్యధికం గా పెన్షన్ అందజేస్తున్న రాష్ట్రం ఒక ఆంధ్రప్రదేశ్ మా త్రమేనని అన్నారుఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్ర తినిధులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కా ర్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త నల్లాయపల్లెను పట్టించుకోని ప్రజా ప్రతినిధులు అధికారులు

### " బహుజన సమాజ్ పార్టీ బద్వేల్ ఇంచార్జ్ నుసిమి గౌస్ పీర్ "



బద్వేల్ ప్రజా పాలన ప్రతినిధి: గత పది సంవత్సరాలుగా 25 కుటుంబాలు అట్లూరు మండలం కొత్త నల్లయ్య పల్లె లో కాపురం ఉ ంటున్న కొత్త నల్లాయపల్లెను ప్రజాప్రతినిధులు అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం దుర్మార్గమని బహుజన సమాజ్ పార్టీ బద్వేల్ ఇంచార్జ్ నుసిమి గౌస్ పీర్ పేర్కొన్నారు. మంగళవారం గౌస్ పీర్ ఆ ఊరిని సందర్శించి వారి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పది సంవత్సరాల క్రితం 25 కుటుంబాలు ఇక్కడ పూరి గుడిసెలలో నివాసం ఉన్నారని వారికి కరెంటు కానీ త్రాగునీరు కానీ ఎలాంటి మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం దుర్మార్గమైన చర్య అని వారు పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు మన పార్టీ పేదల పార్టీ పేదల సంక్షేమం కోసమే మన పార్టీ పనిచేస్తుందని ఒకవైపు చెబుతుంటే ఈ మాటలు మీడియాకు పత్రికలకు పరిమితమా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. అలాగే ఆ 25 కుటుంబాలు ఆ ఊరు చుట్టు ప్రాంతంలో కుటుంబానికి రెండు ఎకరాలు వారి అనుభవంలో ఉన్నదని అనుభవములో ఉన్న భూమికి పాసు పుస్తకాలు కూడా ఉన్నాయని అయితే ఆన్లైన్ కాలేదని ఆన్లైన్ కావాలంటే ఎకరాకు లక్ష రూపాయలు చొప్పున ముడుపులు చెల్లిస్తే ఆన్లైన్ చేస్తామని అట్లూరు రెవెన్యూ అధికారులు చెబుతున్నారని బాధితులు చెబుతున్నారని వారు తెలిపారు గతంలో పాస్ పుస్తకాలు కొరకు కూడా ముడుపులు చెల్లించుకున్నామని వారు తెలిపారని వారు అన్నారు ఇప్పటికైనా అట్లూరు మండల ప్రజా ప్రతినిధులు రెవెన్యూ అధికారులు కొత్త నల్లాయపల్లె గ్రామాన్ని సందర్శించి వారికి మౌలిక సదుపాయాలు కల్పించి వారి భూముల ఆన్లైన్ చేయాలని లేని పక్షంలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఉధృతంగా ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు,

## అన్నదాతల అభివృదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం: ఎం.పి అవినాష్ రెడ్డి

బద్వేల్ ప్రజా పాలన ప్రతినిధి:గత 15 ఏళ్లుగా సాగునీటికి రైతులు ఇబ్బంది పడ్డారు. వారి అంకాక్ష నేడు నెరవేరనుంది. బద్వేలు ఉప ఎన్నికలో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 10 చెరువులకు నీరందిస్తామని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ రైతులకు హామీ ఇచ్చారు. ఈ విష యాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి దృ ష్టికి తీసుకెళ్లడం తో రూ.48 కోట్లు నిధులు విడుదల చేశారు. తెలుగుగంగ ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా 32వ కిలో మీటరు నుంచి వరికుంట్ల చెరువుకు 7785 మీటర్లు, కొండ్రాజుపల్లె చెరువుకు 1170, సావిశె ట్టిపల్లె చెరువుకు 3885, ఇటుగుల్లపాడు చెరువుకు 430 మీటర్లు పైపులైను ద్వారా నీటిని అందించను న్నారు. ఈ చెరువులకు నీరు నింపితే 3538 ఎకరాలకు సాగునీరు అందనుంది. అలాగే కలసపాడు మండలంలోని తెలుగుగంగ ఎడమ కాలువ 39వ కిలోమీటరు నుంచి తడుగువాగు చెరువు, నేలగుంట చెరువులకు 4800 మీటర్లు పైపుల ద్వారా నీటిని అం దించనున్నారు. ఈ చెరువులను నీటితో నింపితే 2 వేల ఎకరాలకు సాగునీరు అంద నుంది. దీంతో పాటు బోరుబావుల్లో నీటిమట్టం పెరగడంతోపాటు తాగునీటి అవసరాలు కూడా తీరతాయి.మార్చి చివరి నాటికి పనులు పూర్తి గత పదేళ్లుగా సక్ర మంగా వర్షాలు కురవకపోవడం తో బోరుబావుల్లో నీటిమట్టం తగ్గిపో యింది. దీంతో బెంగళూరు, హైదరాబాద్లకు కొంత మంది రైతులు వలసలు వెళ్లారు. మరి కొంత మంది వర్షాధారం కింద



అరకొరగా పంటలు సాగు చేసుకొని జీవనం సాగి స్తున్నారు. ఈ నేపథ్యం లోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్కు నిధులు మంజూరు చేయడంతో రైతులు హ ర్షం వ్యక్తం చేస్తు న్నారు. మంగళ వారం ఉదయం 9 గంటల కు కల స పాడు మండలంలో, 11 గంటల కు గంగనపల్లె సమీపంలోని తెలుగు గంగ ఎడమ కాలువ వద్ద కడప పార్లమెంటు సభ్యులు వైఎస్ అవి నాష్ రెడ్డి, ఎమ్మెల్సీ డీసీ గోవిం దరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ పనులు ప్రారంభించారు. మార్చి చివరి నాటికి లిఫ్ట్ ఇరి గేషన్ పనులు పూర్తి చేసేలా లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్షాలు ఎటువంటి అభివృద్ధి జరగలేదంటూ ఆరోపిస్తున్నది అవా స్తవమని జగన్మోహన్ రెడ్డి అధికా రంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని ఈ కాశి నాయన కలసపాడు మండలా లకు లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు కావడంతో అన్నదాతలకు ఎంతో మేలు చేశారని వారు పేర్కొన్నారు.. మళ్లీ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిగా గెలిపించి రాష్ట్రం మరింత అభివృద్ధి చెందడానికి ప్రతి ఒక్కరు బాటలు వేయాలని వారు పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో కడప మేయర్ సురేష్ బాబు,ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్త విజయప్రతాప్ రెడ్డి,ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ మరియు రురల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు నాగార్జునరెడ్డి, అడా చైర్మన్ గురుమోహన్,వైసీపీ నాయకులు రాజగోపాల్ రెడ్డి,యువ నాయకుడు ఆదిత్య రెడ్డి,కల్లూరి రమణారెడ్డి,హనుమంత రెడ్డి, కొత్తూరు సి.బాలసుబ్బయ్య, కృష్ణా రెడ్డి, నాగసుబ్బారెడ్డి, కలసపాడు వైసీపీ నాయకులు నగిలి సుదర్శన్,నారాయణ పాల్గొన్నారు

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

**బుధవారం 03, జనవరి 2024**

## ఉపాధి రహిత అభివృద్ధి దేశానికి ముప్పు

బ్రిటన్ ఆర్థిక వ్యవస్థను దాటి భారత్ ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా గతేడాది ఆవిర్భవించింది. 2030 నాటికి ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రూపొంది, ప్రపంచంలోనే అతిపెద్ద మూడో ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవిస్తుందని పాలకులు ప్రగల్భాలు పలుకుతున్న ప్రస్తుత తరుణంలో అసలు వాస్తవాలపై చర్చించాల్సిన అవసరం ఉన్నది. గత కొన్ని నెలలుగా జీఎస్టీ వసూళ్లు రూ. 1.5 లక్షల కోట్ల వరకు నమోదవుతున్నా, సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు రోజురోజుకూ పైపైకి దూసుకుపోతున్నా, ప్రపంచంలోనే అత్యధిక కుబేరులు ఉన్న దేశంగా భారత్ ఎదుగుతున్నా, జీ-20 సమావేశాలు అట్టహాసంగా నిర్వహించినా, భవిష్యత్తులో ఒలింపిక్స్ నిర్వహిస్తాం అని ప్రకటించినా.. 'మేడిపండు చూడ మేలిమై ఉండు' అన్న చందంగా మన దేశ ఆర్థిక వ్యవస్థ ఉన్నదని అనడంలో అతిశయోక్తి లేదు. భారత్ అభివృద్ధిలో దూసుకెళుతున్నదని మన పాలకులతో పాటు ప్రపంచ దేశాలు భావిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా కనిపిస్తున్నాయి. నేటికీ మన దేశంలో సుమారు 28 కోట్ల జనాభా అర్థాకలితో, 21 కోట్ల మంది అనారోగ్యాలతో, కోట్ల మంది నిరుద్యోగంతో, పోషకాహార లోపంతో సతమతమవుతున్నారు. దేశంలోని 18.7 శాతం జనాభా పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. అందులోనూ 15-24 ఏండ్ల మధ్య వయసున్నవారిలో 58.1 శాతం మందిలో పోషకాహార లోపం ఉండటం దేనికి సంకేతం? కుల, మత, ప్రాంతీయ అసమానతలతో, లింగ వివక్షతో కొన్ని కోట్ల మంది దుర్భర జీవితాలను కొనసాగిస్తుండటం అభివృద్ధి అవుతుందా? మహిళలపై అణచివేతలు, వేధింపులు, అఘాయిత్యాలు, అక్రమ రవాణా, మత్తు పదార్థాలు, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా పాలన సాగిస్తున్న పాలకుల మధ్య అంకెలు, ర్యాంకుల అభివృద్ధి చూసి భారత్ మురిసిపోవడం ముమ్మాటికీ మన దేశానికి ముప్పే. నేటికీ మన దేశంలో అందరికీ నాణ్యమైన విద్య, ఆరోగ్యం, తాగునీరు అందక అలమటిస్తున్న అభాగ్యులు ఎందరో ఉన్నారు. పేదరికం పెనుశాపంలా దశాబ్దాలుగా వెంటాడుతూనే ఉన్నది. అయినప్పటికీ కుబేరుల సంఖ్య పెరుగుతూ, కొద్దిమంది చేతుల్లో దేశ సంపద కేంద్రీకృతమై ఉన్నదనేది జగమెరిగిన సత్యం. ఒక పక్క సంపద పెరుగుతున్నా, అసమానతల వల్ల పేదరికం నానాటికీ పెరుగుతున్నదనే విషయాన్ని పాలకులు గుర్తెరగాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం.. భారత్‌లో క్షయ వ్యాధి మళ్లీ విజృంభించడానికి ప్రధాన కారణం దారిద్ర్యం, పోషకాహార లోపమే. 2020-2022 మధ్యకాలంలో 38 లక్షల మంది ఉపాధి కోసం విదేశాలకు వెళ్లిపోవడాన్ని బట్టి చూస్తే.. దేశంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఎంత దుర్భరంగా ఉన్నాయో అర్థం అవుతున్నది. పన్నులు, ఇతర మార్గాల్లో వచ్చే ఆదాయం మొత్తాన్ని ఉచిత పథకాలకు ఖర్చు చేస్తూ, తిరిగి అధికారంలోకి రావడానికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరితపిస్తున్నాయి తప్ప, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ప్రయత్నం చేయకపోవడం దురదృష్టకరం. ఇప్పటికే ప్రపంచ దేశాల్లో 3.7 కోట్ల మంది భారతీయులు విదేశీయులుగా మారిపోయారు. 1970-90 మధ్యకాలంలో మేధో వలసలు ఎక్కువగా జరగగా.. నేడు దీనికి తోడు, వ్యాపార వలసలు కూడా జోరందుకున్నాయి. పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోకపోవడమే దీనికి కారణం. మౌలిక సదుపాయాల కల్పనలో మన ప్రభుత్వాలు విఫలం అయ్యాయనే చెప్పాలి. తరచూ మతపరమైన ఉద్రిక్తతలు, సామాజిక సమస్యలు, రాజకీయ విధానాల కారణంగా పారిశ్రామికవేత్తలు మన దేశంలో పెట్టుబడులు పెట్టేందుకు వెనుకంజ వేస్తున్నారు. ఇక్కడ పరిశ్రమలు స్థాపించకుండా విదేశాల బాట పడుతున్నారు. 2022లో 7,000 మంది కోటీశ్వరులు విదేశీ పౌరసత్వం తీసుకోవడమే దీనికి నిదర్శనం. 2013-22 మధ్యకాలంలో 48,500 మంది కోటీశ్వరులు విదేశీ పౌరులుగా మారిపోయారు.చదువుల్లో నాణ్యత లేకపోవడం, నైపుణ్యాల లేమితో సతమతమవుతున్న యువతలో ఎక్కువ మంది అసంఘటిత రంగ కార్మికులుగా విదేశీ బాట పడుతున్నారు. శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం ఉన్న 5-10 శాతం మాత్రమే సాఫ్ట్‌వేర్ తదితర రంగాల్లో ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్తున్నారు. మిగిలిన 90 శాతం మంది డ్రైవర్లుగా, పని మనుషులుగా, వంట మనుషులుగా, భవన నిర్మాణ కార్మికులుగా వలసపోతున్నారు. గల్ఫ్, తైవాన్, ఇజ్రాయెల్, కువైట్ వంటి దేశాల్లో చిన్నచిన్న పనులు చేసుకునే భారతీయులు లక్షల్లో ఉంటారు. ఈ విధంగా సంపన్నులు, వృత్తి నిపుణులు, మేధావులు విదేశాలకు వలసపోతే భవిష్యత్తులో భారత్ పరిస్థితి ఏమిటనేది పాలకులు ఒక్కసారి ఆలోచించుకోవాలి. అధికారం కోసం పాకులాడే పార్టీలు, ప్రభుత్వాలు ఇకనైనా వాస్తవ అభివృద్ధి దిశగా అడుగులు వేయాలి. వలసల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి. ఏటా 25 లక్షల మంది విద్యార్థులు ఉన్నత విద్య కోసం అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాలకు వెళ్లి అక్కడే స్థిరపడుతున్నారు. వీరిలో మన తెలుగు రాష్ట్రాల విద్యార్థులు అధికంగా ఉంటున్నారు. స్వదేశంలో సరైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవడంతో మెరుగైన జీవనం కోసం వారంతా విదేశాల్లో స్థిరపడేందుకు మొగ్గు చూపుతున్నారు. మనదేశంలో కొత్త ఉద్యోగాలు లేకపోవడం, పెరిగే ధరలు, పన్నుల భారం, సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు ప్రజలను కుంగదీస్తున్నాయి. పిల్లల చదువులు ఖరీదుగా మారటం, వైద్య ఖర్చులు అధికంగా ఉండటం, ప్రశ్నించేవారిని అణగదొక్కాలని చూడటం, అరెస్టులు, రకరకాల వివక్షలు దేశాభివృద్ధికి సవాల్‌గా మారుతున్నాయి. ఇవే భవిష్యత్తులోనూ మన దేశం వెనుకబాటుతనానికి కారణం కానున్నాయి. ఏటా పది కోట్ల మంది యువత ఉపాధి మార్కెట్లోకి వస్తున్నా, వారికి సరిపడా అవకాశాలు దొరకడం లేదు. ప్రపంచంలోనే అత్యధిక యువత ఉన్న భారత్.. నిరాశ, నిస్పృహలకు నిలయంగా మారుతున్నది. 'ఏదో సాధించాం' అని పాలకులు జబ్బలు చరుచుకోవడం సరికాదు. భవిష్యత్తు పరిణామాలు ఇకనైనా అంచనా వేసి విధానాలను మార్చుకోవాలి. అంకెలు, సూచీల అభివృద్ధి చూసి ఉబలాటపడకుండా, వాస్తవ పరిస్థితిని అంచనా వేసి సరైన ప్రణాళికతో ఉత్పత్తి రంగాల బలోపేతానికి కృషి చేయాలి. ఉపాధి కల్పించాలి. ఉపాధి రహిత అభివృద్ధి కొంపముంచుతుందని గ్రహించాలి. వ్యక్తిగత కక్ష, రాజకీయ అసమానతలు మానుకోవాలి. యువత శక్తియుక్తులను సమగ్రంగా వినియోగించుకోవాలి. నాణ్యమైన విద్య, వైద్యం అందించాలి. నైపుణ్యాభివృద్ధికి సకల సౌకర్యాలు కల్పించాలి. బడ్జెట్‌లో నిధులు ఎక్కువగా కేటాయించి, వాటిని ఖర్చు చేయాలి. పరిశోధన, శాస్త్ర సాంకేతిక రంగాలకు అధిక ప్రాధాన్యమివ్వాలి.

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
editor. prajapalana@gmail.com
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన దినపత్రికలో ప్రచురించబడును**

# నైతిక ప్రమాణాలను కోల్పోయిన భారత్

ఇజ్రాయిలీలు పాలస్తీనియన్లను నిర్దాక్షిణ్యంగా చంపడం గురించి మనం ఏమీ మాట్లాడకుంటే, మనం కూడా దానిలో భాగస్వాములమైనట్లే. మన నైతికతలో ఏదో ఒక మార్పు శాశ్వతంగా ఉంటుంది. ఇళ్ళు, ఆసుపత్రులు, శరణార్థ శిబిరాలు, పాఠశాలలు, యూనివర్సిటీలపై బాంబులు కురిపిస్తుండగా, లక్షలాది మంది ప్రజలు నిరాశ్రయులైనప్పుడు, శిథిలాల కింద నుంచి ప్రాణాలు కోల్పోయిన పిల్లల్ని బయటకు లాగుతున్నప్పుడు, మనం సహాయం చేస్తున్నామా? గాజా సరిహద్దులు మూసివేయబడ్డాయి. ప్రజలు ఎక్కడికీ వెళ్ళలేరు. వారికి గూడు, కూడు, నీళ్ళు లేవు. సగం కంటే ఎక్కువ జనాభా ఆకలితో అలమటిస్తున్నారని ఐక్యరాజ్య సమితి చెప్తున్నది. అయినా వారిపై నిర్విరామంగా బాంబులతో దాడి చేస్తున్నారు. ఒక జాతి హననాన్ని పట్టించుకోలేని స్థాయికి మొత్తం ప్రజల్ని అమానవీయంగా మార్చడాన్ని మరోసారి చూడబోతున్నామా మనం ? నేనీరోజు అత్యవసరమైన విషయం గురించి మాట్లాడాలని అనుకుంటున్నాను. మన దేశం తన నైతిక ప్రమాణాలను కోల్పోయింది. అత్యంత హేయమైన నేరాలు, జాతి సంహారం, జాతి ప్రక్షాళనకు పిలుపునిచ్చే భయంకరమైన ప్రకటనలను రాజకీయ ప్రతిఫలాలతో స్వాగతిస్తున్నారు. సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమై ఉంటుండగా, పేదలకు రొట్టె ముక్కలు విసరడమనేది వారిని పేదలుగా మార్చే శక్తులకు మద్దతనివ్వడమే అవుతుంది.నేడు మనల్ని తికమక పెట్టే చిక్కు సమస్య ఏమంటే ప్రపంచవ్యాప్తంగా ప్రజలు తమను తాము నిర్వీర్యం చేసుకునే విధంగా ఓట్లు వేస్తున్నట్లు కనపడుతున్నారు. వారు అందుకుంటున్న సమాచారం ఆధారంగా వారు ఈ పని చేస్తున్నారు. ఆ సమాచారం ఏమిటి? దానిని నియంత్రించేదెవరు? ఎవరు సాంకేతికతను నియంత్రిస్తారో వారే ప్రపంచాన్ని నియంత్రిస్తారు. కానీ చివరికి, ప్రజల్ని ఎవరూ నియంత్రించలేరనీ, ఒక కొత్తతరం తిరుగుబాటు చేస్తుందని నేను నమ్ముతాను. అక్కడ ఒక విప్లవం వస్తుంది. క్షమించండి, విప్లవాలు వస్తాయి. ఒక దేశంగా, మనం మన నైతిక ప్రమాణాలను కోల్పోయామని నేను అన్నాను. ప్రపంచ వ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలు-యూదులు, ముస్లింలు, క్రైస్తవులు, హిందువులు, కమ్యూనిస్టులు, నాస్తికులు గాజాలో తక్షణమే కాల్పులు విరమించాలనే పిలుపుతో ప్రదర్శనలు చేస్తున్నారు. కానీ ఒకప్పుడు వలస ప్రజలకు, పాలస్తీనాకు నిజమైన స్నేహితుడు, ఒకప్పుడు వేలాది మంది ప్రదర్శనలను చూసిన మన దేశంలోని వీధులు నేడు నిశ్శబ్దంగా ఉన్నాయి. చాలామంది మన రచయితలు, ప్రజా మేధావులు, అందరూ కాదు కానీ కొద్దిమంది కూడా మౌనంగా ఉండిపోయా రు. ఎంతటి ఘోరమైన అవమానం! ఎంతటి ముందు చూపు లేని తనం! మన ప్రజాస్వామ్య నిర్మాణాలు క్రమ పద్ధతిలో కూల్చివేయబడడం, అపురూపమైన వైవిధ్యంతో కూడిన మన దేశం ఒకే విధమైన జాతీయవాదం అనే సంకుచిత ఆలోచనగా మారడం గమనిస్తుంటే, తమను తాము మేధావులుగా చెప్పుకునే వారు,మన దేశం కూడా ముక్కలవుతుందనే విషయాన్ని తెలుసుకోవాలి. ఇజ్రాయిలీలు పాలస్తీనియన్లను నిరాక్షిణ్యంగా చంపడం గురించి మనం ఏమీ మాట్లాడకుంటే, మనం కూడా దానిలో భాగస్వా ముల మైనట్లే. మన నైతికతలో ఏదో ఒక మార్పు శాశ్వతంగా ఉంటుంది.



ఇళ్ళు, ఆసుప త్రులు, శరణార్థ శిబిరాలు, పాఠశాలలు, యూనివర్సిటీలు, ప్రభుత్వ రికార్డులపై బాంబులు కురిపిస్తుండగా, లక్షలాది మంది ప్రజలు నిరాశ్రయులైనప్పుడు, శిథిలాల కింద నుంచి ప్రాణాలు కోల్పోయిన పిల్లల్ని బయటకు లాగుతున్నపుడు, మనం సహాయం చేస్తున్నామా? గాజా సరిహద్దులు మూసివేయ బడ్డాయి. ప్రజలు ఎక్కడికీ వెళ్ళలేరు. వారికి గూడు, కూడు, నీళ్ళు లేవు. సగం కంటే ఎక్కువ జనాభా ఆకలితో అలమటిస్తున్నారని ఐక్యరాజ్యసమితి చెప్తున్నది. అయినా వారిపై నిర్విరామంగా బాంబులతో దాడి చేస్తున్నారు. ఒక జాతి హననాన్ని పట్టించుకోలేని స్థాయికి మొత్తం ప్రజల్ని అమానవీయంగా మార్చడాన్ని మరోసారి చూడబోతు న్నామా మనం? పాలస్తీనియన్లను అమానవీయంగా మార్చే ప్రణాళిక బెంజమిన్ నెతన్యాహుతో, అతని సిబ్బందితోనే మొదలు కాలేదు. అది దశాబ్దాల క్రితమే ప్రారంభమైంది.2002, సెప్టెంబర్ 11న, 2001 మొదటి వార్షికోత్సవంలో నేను అమెరికాలో 'సెప్టెంబర్ రా' (కమ్ సెప్టెంబర్) అనే ప్రసంగం చేశాను. దానిలో నేను ఇతర సెప్టెంబర్ 11 వార్షికోత్సవాల గురించి మాట్లాడాను. ఆ రోజున 1973లో చిలీలో అధ్యక్షుడైన సాల్వడార్ అలెండీకి వ్యతిరేకంగా సీఐఏ అండతో చేసిన తిరుగుబాటు గురించి, అదేవిధంగా 1990 సెప్టెంబర్ 11న అప్పటి అమెరికా అధ్యక్షుడు జార్జి డబ్ల్యూ బుష్ సీనియర్, ఇరాన్‌కు వ్యతిరేకంగా యుద్ధం చేయాలన్న తన ప్రభుత్వ ప్రకటనపై మాట్లాడాను. ఆ తరువాత నేను పాలస్తీనా గురించి మాట్లాడాను. ఆ భాగాన్ని చదువుతాను. అది నేను 21 సంవత్సరాల క్రితం రాసిన విషయమని నేను మీకు చెప్పకుంటే, అది ఈ రోజు గురించేనని మీరనుకుంటారు. "సెప్టెంబర్ 11 మధ్య ప్రాచ్యంలో కూడా విషాద సంకేతం లాంటిది. 1922 సెప్టెంబర్ 11న అరబ్బుల ఆగ్రహాన్ని పట్టించుకోకుండా బ్రిటీష్ ప్రభుత్వం పాలస్తీనాలో ఒక ఆజ్ఞను జారీ చేసింది. సర్వోన్నతాధికారం గల బ్రిటన్ జారీ చేసిన 1917 బాల్ఫోర్ ప్రకటనను అనుసరించి, దాని సైన్యాన్ని గాజా గేట్ల బయట కేంద్రీకరించింది. బాల్ఫోర్ ప్రకటన, యూదు ప్రజల కోసం ఒక జాతీయ నివాసాన్ని ఇస్తామని యూరోపియన్ జియోనిస్టులకు హామీ ఇచ్చింది. ఆ సమయంలో రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యానికి జాతీయ మాతృభూములను లాక్కొని, స్వాధీనం చేసుకునే స్వేచ్ఛ ఉండేది. సర్వోన్నత అధికారం, ప్రాచీన నాగరికతలను అత్యంత నిర్లక్ష్యంగా బలిచేసింది. మానని రణాల వంటి పాలస్తీనా, కాశ్మీర్‌లు ఆధునిక ప్రపంచానికి సామ్రాజ్యవాద బ్రిటన్ ఇచ్చిన బహుమతులు. ఈనాడు రగు లుతున్న అంతర్జాతీయ ఘర్షణలను పెంచే ందుకే సృష్టించిన ఉద్రిక్త పునా దులు. 1937లో విన్‌స్టన్ చర్చిల్ పాలస్తీనియన్ల గురించి ఇలా అన్నాడు: "తాను అనుభవించలేని వాటిని ఇతరులకు కాకుండా చేసే వ్యక్తి తనకే ఆ హక్కు ఉంటుందనే విషయాన్ని నేను అంగీకరి ంచను. ఉదాహరణకు అమెరి కాలో రెడ్ ఇండియన్స్‌కు, ఆస్ట్రేలియాలో నల్లజాతి వారికి సంబంధించి పెద్ద తప్పు జరిగిందంటే నేను ఒప్పుకోను. ఒక బలమైన జాతి, ఉన్నత శ్రేణిలోని జాతి, ప్రాపంచిక జ్ఞానం గల జాతి ఆ రకంగా వచ్చి, వారి స్థానాన్ని ఆక్రమించడం ద్వారా ఈ ప్రజలకు తప్పు జరిగిందనే విషయాన్ని నేనొప్పుకోను." అదే, పాలస్తీనియన్ల పట్ల ఇజ్రాయిల్ రాజ్యం వైఖరిని ఏర్పరిచింది. ఇజ్రాయిల్ ప్రధానమంత్రి గోల్డా మెయిర్, "పాలస్తీనియన్లు ఉనికిలో లేరు" అని 1969లో అన్నారు. ఆమె వారసుడు, ప్రధానమంత్రి లెవీ ఎష్కోల్, "పాలస్తీనియన్లు ఏమిటి? నేను పాలస్తీనా వచ్చినప్పుడు, 2 లక్షల 50 వేల మంది యూదేతరులు, ప్రధానంగా అరబ్బులు, బెడౌయిన్లు ఉండేవారు.'' అన్నాడు. "పాలస్తనియన్లు రెండు కాళ్ల జంతువులు" అని ఒకరు, పాలస్తీనియన్లు అణగదొక్కాల్సిన "పడతలు" అని మరొక ప్రధాని అన్నా రు. ఇది రాజ్యాధినేతల భాష, ఇవి సామాన్యుల మాటలు కాదు. భూమి లేని ప్రజల కోసం ప్రజలు లేని భూమి గురించిన భయంకరమైన కథనం అలా మొదలైంది. 1947లో ఐక్యరాజ్యసమితి పాలస్తీనాను విభజించి, పాలస్తీనా భూమిలో 55 శాతం జియోనిస్టులకు కేటాయించింది. సంవత్సరం లోపే వారు 76 శాతం భూమిని స్వాధీనం చేసుకున్నారు. 1948 మే 14న, ఇజ్రాయిల్ రాజ్యాన్ని ప్రకటించారు. ఈ ప్రకటన కొద్ది నిమిషాల తరువాత అమెరికా ఇజ్రాయిల్‌ను గుర్తించింది. వెస్ట్ బ్యాంక్ ను జోర్డాన్‌లో కలిపారు. గాజా స్ట్రిప్, ఈజిప్ట్ మిలిటరీ నియంత్రణలోకి వచ్చింది. పాలస్తీనా, శరణార్థులుగా మారిన వందలాది, వేలాది మంది పాలస్తీనా ప్రజల మనసుల్లో, హృదయాల్లో తప్ప ఉనికిలో మాత్రం లేకుండా పోయింది. 1967లో ఇజ్రాయిల్ వెస్ట్ బ్యాంక్, గాజా స్ట్రిప్‌లను ఆక్రమించింది. దశాబ్దాలుగా తిరుగుబాట్లు, యుద్ధాలు కొనసాగుతున్నాయి. వేల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. సంధులు, ఒప్పందాలపై సంతకాలు చేశారు. కాల్పుల విరమణ జరగాలని ప్రకటిం చారు, వాటిని ఉల్లంఘించారు. కానీ రక్తపాతం మాత్రం అంతం కాదు. పాలస్తీనా ఇప్పటికీ అక్రమమైన ఆక్రమిత ప్రాంతంగానే మిగిలింది. దాని ప్రజానీకం అమానవీయమైన పరిస్థితుల్లో బతుకుతున్నారు. వారు అక్కడ సామూహిక శిక్షలకు గురవుతూ, 24 గంటల కర్ఫ్యూలో మగ్గుతున్నారు. ప్రతీరోజు వారిని క్రూరంగా అవమానిస్తున్నారు. వారి ఇళ్ళ ఎప్పుడు కూల్చివేయబడతాయో, వారి పిల్లలపై ఎప్పుడు కాల్పులు జరుగుతాయో, వారి విలువైన చెట్లను ఎప్పుడు నరికివేస్తారో, వారి రోడ్లు ఎప్పుడు మూసివేస్తారో, ఆహార పదార్థాలు, మం దులు కొనేందుకు మార్కెట్లకు వెళ్ళేందుకు ఎప్పుడు అనుమతిస్తారో వారికి అస్సలు తెలియదు. వారెలాంటి గౌరవం లేకుండా, కనుచూపు మేరలో ఆశ కనిపించని స్థితిలో బతుకుతున్నారు. వారికి వారి భూములపై, వారి భద్రతపై, వారి కదలికలపై, వారి సమాచారంపై, వారి నీటి సరఫరాపై నియంత్రణ లేదు. తమ ఆగ్రహాన్ని అదుపు చేసుకోలేని పాలస్తీనా యువకులు తమను తాము మానవ బాంబులుగా మార్చుకొని, ఇజ్రాయిల్ వీధుల్లో, బహిరంగ ప్రదేశాల్లో సంచరిస్తూ వారిని వారు ఆత్మాహుతి చేసుకుంటూ, సాధారణ ప్రజల్ని చంపుతూ, రోజువారీ జీవితంలో భయాన్ని నింపుతూ చివరికి రెండు సమాజాల అనుమానాలను, పరస్పర ద్వేషాన్ని కఠినతరం చేస్తున్నారు. ప్రతీ బాంబు దాడి పాలస్తీనా ప్రజలపై కనికరం లేని ప్రతీకారాన్ని, కష్టాల్ని ఆహ్వానిస్తోంది. అయితే ఆత్మాహుతి దాడి అనేది వ్యక్తిగత నిరాశతో కూడిన చర్య అవుతుంది, అది విప్లవ వ్యూహం కాదు. ఈ పరిస్థితుల్లో శాంతియుతమైన, నిష్పాక్షిక పరిష్కారాన్ని కోరుతూ ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మానాన్ని ఇజ్రాయిల్‌తో పాటు అమెరికా ప్రభుత్వం నిరోధించింది. ఇజ్రాయిల్ చేసిన ప్రతి యుద్ధానికి అమెరికా మద్దతు పలికింది. పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడి చేసినప్పుడు, పాలస్తీనియన్ల ఇళ్ళను ధ్వంసం చేసేది అమెరికా క్షిపణులే. ప్రతీ సంవత్సరం అమెరికా పన్ను చెల్లింపుదారుల డబ్బును (కొన్ని బిలియన్ డాలర్లను) ఇజ్రాయిల్ పొందుతున్నది.నేడు పాలస్తీనా పౌరులపై ఇజ్రాయిల్ వేస్తున్న ప్రతి బాంబు, ప్రతి ట్యాంక్, ప్రతి బుల్లెట్ పైన అమెరికా పేరు ఉంటుంది. అమెరికా హృదయపూర్వక మద్దతు లేకుండా ఇంత జరగదు. డిసెంబర్ 8న, ఐక్యరాజ్యసమితి భద్రతామండలి సమావేశంలో కాల్పుల విరమణకు అనుకూలంగా 13 సభ్య రాజ్యాలు ఓటు వేసినప్పుడు ఏం జరిగిందో మనం చూశాం, అమెరికా దానికి వ్యతిరేకంగా ఓటు వేసింది. నల్ల జాతి అమెరికన్ అయిన అమెరికా డిప్యూటీ అంబాసిడర్ ఆ తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ చెయ్యి ఎత్తిన వీడియో చూస్తుంటే మనసు దహించివేస్తుంది. సామాజిక మాధ్యమంలో తీవ్ర విమర్శలు చేసిన కొం దరు వ్యాఖ్యాతలు దీనిని పీకముడి సామ్రాజ్య వాదం.

## అప్డేట్

ఆచరణ లేని స్టేటసులు
అది చూసి అయోమయంలో అమాయకులు
మస్తిష్కంలో యురేకా తడబడినట్టుగా
సెల్ఫీ కుడి ఎడమై కనిపిస్తున్నా
అదే నమ్మే ఫాలోవర్
అనుకరణల ఆలోచనలు ఒకవైపు
మూలం తెలియక వథా అయ్యే కామన్ మెన్ టైం
ముఖ పుస్తకంలో నిత్యం సూక్తుల చక్కర్లు
అనాథాశ్రయాల్లో సీనియర్ సిటిజన్లు
మది దోచే ఆర్టిఫిషియల్ అందాలు
కన్ఫ్యూజన్లో అదే నిజమనుకొని యూత్ పడిపోయే
కొత్త అంటూ అసలువన్నీ పక్కకు
అనవసర చెత్తను తెచ్చుకునే కాన్ఫిడెన్స్‌తో
దొంగ నవ్వులు నమ్మబలికే కస్టమర్లకు
టార్గెట్ నింపడానికి తన్లాటతో
నయా దుకాణాల సేల్స్‌మెన్ కాల్స్
లోకల్ అయిపోయే రోజు అబ్రాడ్ ఫోన్ కాల్స్



లైవ్ చాటింగ్, కాలింగ్‌తో అనవసర పనులు తెప్పలుగా
బంధాలు,అనుబంధాలు ఎక్కెను అటక్కు
రియాలిటీ లేని 'రిలేషన్ షిప్పులు'
మరెన్నో కావాలి అప్డేట్
కోటి కాంతులతో ఈ కొత్త సంవత్సరం
సరికొత్తగా ఇంద్రధనస్సులా

# టెక్నాలజీతో లేఆఫ్ లు

కొవిడ్ తరవాత బాగా కుదుపులు వచ్చిన రంగమేదైనా ఉంటే అది ఐటీయే. ఇప్పటికీ ఈ ఇండస్ట్రీ కోలుకోలేదు. ఆశించిన స్థాయిలో గ్రోథ్ రేట్ కనిపించడం లేదు. ప్రాజెక్ట్‌లు తగ్గిపోయాయి. ఫలితంగా కంపెనీలు క్రమంగా వర్క్ ఫోర్స్‌ని తగ్గించుకోడం మొదలు పెట్టాయి. అందులో భాగంగానే లే ఆఫ్ లు ప్రకటించాయి. ఈ ఏడాది మొదలైనప్పటి నుంచే ఈ కోతలు మొదలయ్యాయి. దాదాపు ఏడాదిగా ఇవి కొనసాగుతూనే ఉన్నాయి. బడా కంపెనీలన్నీ వేలాది సంఖ్యలో ఉద్యోగులను ఇంటికి పంపాయి. ప్రస్తుత ట్రెండ్‌ని చూస్తుంటే లేఆఫ్‌లు ఇప్పటితో ఆగేలా కనిపించడం లేదు. ఎలాగో 2023 గడిచిపోయింది. కనీసం 2024లో అయినా పరిస్థితులు చక్కబడతాయా అన్నదే ఇప్పుడు జరుగుతున్న చర్చ. లక్షల్లో జీతాలు తీసుకుంటున్నా ఐటీ ఉద్యోగులకు కాస్త మనశ్శాంతి లేకుండా పోతోంది. కొన్ని కంపెనీలు రాత్రికి రాత్రే మెయిల్ పంపి ఎగ్జిట్ డోర్ తెరుస్తున్నాయి. షాక్ అవ్వడం ఉద్యోగుల వంతు అవుతోంది. ఆ తరవాత వాళ్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లింకిడ్ ఇన్ లో ఇలాంటి బాధితులు వరుస పోస్ట్‌లు పెడుతూ తమ బాధనంతా చెప్పుకుంటున్నారు. గూగుల్, మైక్రోసాఫ్ట్, క్వాల్‌కమ్, మెటా సహా పెద్ద పెద్ద సంస్థలన్నీ వేల సంఖ్యలో ఉద్యోగులను తొలగించాయి. దశల వారీగా లేఆఫ్‌లు అమలు చేశాయి. కొనుగోలు శక్తి పడిపోవడం, కంపెనీకి వచ్చే ఆదాయం కన్నా పెట్టాల్సి ఖర్చులే ఎక్కువవడం లాంటి కారణాలు లేఆఫ్‌లకు దారి తీశాయి. అందుకే ఈ ఏడాది కాలంలోనే రికార్డు స్థాయిలో ఉద్యోగాల కోత పడింది. ఇప్పుడీ కారణాలతో పాటు మరోటి తోడైంది. అదే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్. రానున్న రోజుల్లో ఏఐ వల్ల వేలాది మంది ఉద్యోగాలు ప్రమాదంలో పడే అవకాశముంది. ఈ మధ్య కాలంలో లేఆఫ్‌లపై కొన్ని సంస్థలు సర్వేలు చేశాయి. అందులో అన్ని సర్వేలూ చెప్పిన విషయం ఒకటే. 2024లోనూ లేఆఫ్‌లు కొనసాగుతాయని. ఈ ఏడాదితో పోల్చి చూస్తే...ఈ సంఖ్య ఇంకా ఎక్కువగానే ఉంటుందట. 38% మంది బిజినెస్ లీడర్స్ వచ్చే ఏడాది కూడా ఉద్యోగులను తొలగించాలని చూస్తున్నట్టు వెల్లడించారు. 50% మంది హైరింగ్ ప్రాసెస్‌ని ఆపేయాలనుకుంటున్నాయి. ఇక్కడ మరో కీలక విషయం ఏంటంటే...ఈ లేఆఫ్‌లకు కారణమేంటని అడిగితే దాదాపు 70% మందికి పైగా కాస్ట్ కట్టింగ్ అని చెబుతున్నారు. మిగతా 30% ఏఐ టెక్నాలజీ వల్లే అని తేల్చి చెబుతున్నారు. అంటే..మ్యాన్‌పవర్‌ని పక్కన పెట్టి పూర్తిగా టెక్నాలజీపై ఆధార పడేందుకే ఆసక్తి చూపిస్తున్నాయి కొన్ని కంపెనీలు. అలా అని..అన్ని కంపెనీల ఉద్యోగులు రిస్క్‌లో ఉన్నారని చెప్పలేం. మిడ్‌సైజ్, లార్జ్ కంపెనీలలో ఈ లేఆఫ్‌ల విధానంలో చాలా మార్పులు కనిపిస్తున్నాయి. చిన్న కంపెనీలు మాత్రం ఈ లేఆఫ్‌లను పెద్దగా పట్టించుకోడం లేదు. వర్క్‌ఫోర్స్‌ని కాపాడుకుంటూనే ఉన్న ప్రాజెక్ట్‌లతో తంటాలు పడుతున్నాయి. కానీ...ఉద్యోగుల స్థానంలో ఏఐ వచ్చి చేరితే మాత్రం చిన్న, పెద్ద అన్న తేడా లేకుండా అన్ని సంస్థల్లోనూ భారీ కోతలే ఉండొచ్చు. గూగుల్‌లో ఇప్పటికే ఏఐ ఎఫిషియన్సీ పెరిగింది. అందుకే... ఆ కంపెనీ వచ్చే ఏడాది దాదాపు 30 వేల మంది ఉద్యోగులను తొలగించే ఆలోచన చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇదే జరిగితే...మిగతా సంస్థలకూ ఈ ట్రెండ్ విస్తరిస్తుంది. ఇక్కడే మరో వాదన కూడా వినిపిస్తోంది. గార్టనర్ సర్వే వెల్లడించిన వివరాల ప్రకారం 2024లో భారత్‌లో ఐటీ సెక్టార్ గ్రోథ్ రేట్ 2023తో పోల్చి చూస్తే 10% ఎక్కువగా ఉంటుంది. అయితే...భారత్ ఐటీ సెక్టార్‌పై ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఉండదా..అంటే ఇప్పటికైతే లేదనే అంటున్నారు ఎక్స్‌పర్ట్‌లు. 2025 వరకూ ఈ ప్రభావం పెద్దగా కనిపించకపోవచ్చని తేల్చి చెబుతున్నారు. ఇప్పటి నుంచి మరో రెండు మూడేళ్ల పాటు ఏఐపై పెట్టుబడులు పెరుగుతాయని 2025 తరవాత ఏమైనా ఇంపాక్ట్ ఉంటే ఉండొచ్చని వివరిస్తున్నారు. స్కిల్డ్ వర్క్ ఫోర్స్ తగ్గే కొద్దీ ఆ స్థానాన్ని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ భర్తీ చేస్తూ వస్తుంది. ఇప్పటికైతే వచ్చిన ప్రమాదమేమీ లేదు కానీ...భవిష్యత్‌లో మాత్రం తప్పకుండా ఈ ముప్పుని ఎదుర్కోక తప్పదు. పైగా కొన్ని సర్వేల్లో ప్రతి 10 కంపెనీల్లో నాలుగు సంస్థలు త్వరలోనే వర్క్‌ఫోర్స్‌ని తగ్గించుకుని ఏఐని అడాప్ట్ చేసుకుంటామని చెబుతున్నాయి. అంటే...ఈ ట్రెండ్ ఎంత వేగంగా విస్తరిస్తోందో అర్థం చేసుకోవచ్చు. గత రెండేళ్లలో భారీ టెక్ కంపెనీలు 4 లక్షల 25 వేల మందిని తొలగించాయి. ఈ ఒక్క ఏడాదే ప్రపంచవ్యాప్తంగా 2 లక్షల 60 వేల మందికి పైగా ఉద్యోగాలు కోల్పోయారు. గతంతో పోల్చి చూస్తే ఈ ఏడాది లేఆఫ్‌ల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. ఒక్క అమెజాన్‌లోనే 25 వేల మంది ఉద్యోగులు ఇంటి బాట పట్టారు. కొన్ని కంపెనీలు కాస్త తెలివిగా వ్యవహరిస్తున్నాయి. లేఆఫ్‌లు చేయకుండా..హాలిడే బోనస్‌లు తగ్గించడం, జీతాలు తగ్గించడం లాటివి చేస్తున్నాయి. ఇది కూడా ఓ విధంగా ఉద్యోగులను మానసికంగా దెబ్బ తీస్తున్నాయి. కానీ..ఉద్యోగం ఉంది కదా అని సర్దుకుపోతున్నారు. అయితే..ఎంట్రీ లెవెల్ ఎంప్లాయిస్ ఎక్కువగా నష్టపోతున్నారు. అప్పుడప్పుడే కెరీర్‌లో నిలదొక్కుకోవాలని చూస్తున్న వాళ్లకి ప్రస్తుత మార్కెట్ మహా టెన్షన్ పెడుతోంది. అసలు సరైన దారిలోనే ఉన్నామా అన్న ఆందోళన చెందేలా చేస్తోంది. ఈ ఏడాది ఎదురైన అనుభవాల నుంచి ఉద్యోగులు పాఠం నేర్చుకుంటున్నారు. ప్లాన్ ఐ వర్కౌట్ కాకపోతే ప్లాన్ బి పెట్టుకోవాలని డిసైడ్ అయ్యారు. కొంత మంది సెక్యూర్డ్ జాబ్‌ని వెతుక్కునే పనిలో పడుతున్నారు. ఇంకొందరు జాబ్ మార్కెట్‌ని ఎప్పటికప్పుడు గమనిస్తూ స్కిల్స్‌ని డెవలప్ చేసుకోవడంపై దృష్టి పెడుతున్నారు.

బలమున్నోడే బతకగలడు అని అంటుంటారు కదా. ఇప్పుడు ఐటీ సెక్టార్‌లోనూ అదే రూల్ ఫాలో అవ్వక తప్పడం లేదు. ఇక్కడ బలం అంటే తమని తాము అప్‌గ్రేడ్ చేసుకోవడం. దీనిపై ఫోకస్ పెట్టక పోతే...లేఆఫ్‌లకు ముందుగా బలి అయిపోతారు. మల్టిపుల్ స్కిల్స్ ఉంటేనే ఈ సవాళ్లను తట్టుకుని నిలబడగలం అన్న జ్ఞానోదయం అయింది చాలా మందికి. ఇప్పుడు ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా ఫ్యూచర్ ప్రమాదంలో పడిపోతుంది. మొత్తం గా చూస్తే వచ్చే ఏడాది కూడా లేఆఫ్‌లు తప్పేలా లేవు.

కానీ అవి ఏ స్థాయిలో ఉండను న్నాయన్నది మాత్రం ఇప్పుడప్పుడే స్పష్టంగా తెలియడం లేదు.

## నూతన పెన్షన్ పంపిణీ చేసిన మున్సిపల్ అధికారులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు



గుడివాడ : గుడివాడ పురపాలక సంఘ కార్యాలయంలో వైయస్సార్ పెన్షన్ పంపిణి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో గుడివాడ పట్టణ పరిధిలో నూతనంగా మంజూరైన 233మంది లబ్ధిదారులకు మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ, వైసిపి పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను ఇతర నాయకులతో కలసి పెన్షన్ పంపిణీ చేశారు. అనంతరం గొర్ల శ్రీను మాట్లాడుతూ రాబోవు రెండు నెలల్లో సీఎం జగన్ నాయకత్వంలోని వైసిపి ప్రభుత్వం పెద్ద ఎత్తున అందించనున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గుడివాడ పట్టణ పరిధిలో 11వేల 429మంది లబ్ధిదారులకు నేటి నుండి 3వేల పేన్షన్ నగదును వాలెంటిర్ల ద్వారా ఇంటింటికి వెళ్లి అందచేస్తామన్నారు. రేపటినుండి గుడివాడ పట్టణ వ్యాప్తంగా వైయస్సార్ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. ఆరోగ్యశ్రీ నూతన కార్డులను కూడ లబ్ధిదారులకు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య అధ్యక్షురాలు మాదాసు వెంకటలక్ష్మి, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎం.వి నారాయణరెడ్డి, నాయకులు చింతల భాస్కరరావు, పాలేటి చంటి, షేక్ సయ్యద్, షేక్ బాజీ, రేమల్లి నీలాకాంత్, నైనవరపు శేషుబాబు, వీరిశెట్టి నరసింహారావు, చుండూరి శేఖర్, అల్లం రామ్మోహనరావు, అల్లం సూర్యప్రభ, తదితరులు పాల్గొన్నారు.

## సర్వం కోల్పోయిన నిర్వాసితుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం తగదు



గోకవరం ప్రజా పాలన జనవరి 2మండల కేంద్రంలోని గోకవరంలో నిర్వర్షితులు చేపట్టిన దీక్ష20 వ రోజు కు చేరిన పోలవరం నిర్వాసితుల నిరసన దీక్ష పోలవరం నిర్వాసితుల సమస్యలపై 20 రోజులుగా గోకవరం గంగాలమ్మ తల్లి సమీపంలో దేవీపట్నం సర్పంచ్ కుంజం రాజమణి ఆధ్వరలో నిర్వహిస్తున్న నిరసన దీక్ష 20 రోజులు చేరింది తమకు ఇల్లు లేక మూడు సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అర్హులైన వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వలేదని గృహ నిర్మాణం పూర్తి కాలేదని పలు డిమాండ్లతో దీక్షను చేపట్టినట్లు ఆమె తెలిపారు

## మీర్జాపురంలో “బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ”



నూజివీడు, జనవరి 02, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు మండలం మీర్జాపురం గ్రామంలోని పోలింగ్ బూత్ నెం.216 పరిధిలో మంగళవారం “బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ” కార్యక్రమం నిర్వహించారు. గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు గోళ్ళ భాస్కరరావు, నూజివీడు నియోజకవర్గ లీగల్ సెల్ సభ్యులు జొన్నలగడ్డ శివశంకర్ లు మాట్లాడుతూ జగన్ పాలనతో ప్రజలు విసుగెత్తిపోయారని, అన్ని వర్గాల ప్రజల మద్దతుతో భారీ మెజారిటీతో అధికారంలోకి రానున్న టిడిపి - జనసేన పాలనలో అందరికీ అభివృద్ధి, సంక్షేమం అందుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆర్థిక అభివృద్ధి కోసం టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తారని అన్నారు. అపారమైన రాజకీయ, పరిపాలన అనుభవం కలిగిన చంద్రబాబు నాయుడు పాలనలో మాత్రమే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీతో ఐటీ రంగం పరుగులు పెడుతున్నట్లు తెలిపారు. జాతీయస్థాయి రాజకీయ పార్టీలకు చెందిన నేతల వద్ద ఖ్యాతి కలిగిన చంద్రబాబు మాత్రమే రాష్ట్రాన్ని పురోభివృద్ధి వైపు తీసుకు వెళ్ళగలరన్నారు. అందుకే అన్ని వర్గాల ప్రజలు పునరాలోచనలో పడి, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టిడిపి - జనసేన లకు ఓటు వేసి రాష్ట్ర అభివృద్ధికి పాటుపడేందుకు సిద్ధంగా ఉన్నట్లు వివరించారు.

## ఎమ్మెల్యే బలరామ్ కు వెల్లువెత్తిన నూతన సంవత్సర శుభాకాంక్షలు



చీరాల, జనవరి 02, ప్రజాపాలన : శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి కి, నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. చీరాల నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వైసిపి నాయకులు, ఆయా హోదాలలో ఉన్న నేతలు, ఆయాశాఖల అధికారులు, మీడియా మిత్రులు తదితరు లు పెద్ద సంఖ్యలో హాజరై, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఉన్న ఎమ్మెల్యే బలరామ్ ని కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వైసిపి నాయకులు భారీ కేక్ ను, ఎమ్మెల్యే బలరామ్ చేతుల మీదుగా కట్ చేయించి, ఎమ్మెల్యేకు తినిపించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం లో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వైసిపి నాయకులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.


నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకుంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలకు మీ కలం ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలనుకుంటున్నారా? ఇంకెందుకు ఆలస్యం...?
మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి....
జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా, మండలాల వారీగా విలేకరులను ఆహ్వానిస్తుంది
అర్హత : నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగే సత్తా ఉండాలి
వివరాలకు ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి..:
సెల్ : 8886022523, 9000621111,9848725373

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన దినపత్రికలో
పుట్టినరోజు / ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు రూ. 500
కోర్టు నోటీసులు / పబ్లిక్/ కంపెనీస్ నోటీసులు రూ. 600
Contact : 8886022523, 9000621111, 9948725373

Serves Members Serves People Connects Members
SNEHA CLUB
Pay Back to Society... Not to criticise any one...
All the donation to SNEHACLUB are exempted fromincome tax under section 80G of income tax act, 1961
Join & Support
Let this MISSION reach to the ROOTS of the SOCIETY for extending MUTUAL HELP
WE DARE ... to achieve what we wish
WE CARE ... to support us
Contact: 7416358036

జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాపాలన దినపత్రికలో
మంత్లీ అడ్వర్టైజ్‌మెంట్స్
4x5. Rs. 13,000/- p.m.
8x10. Rs. 24,000/- p.m.
12x10. Rs. 36,000/- p.m.
5 లైన్ల క్లాసిఫైడ్ యాడ్ రూ. 5000/- p.m.
Quarter Page (16x20) Ad (1st Page) Rs. 96,000/- p.m.
Contact : 8886022523, 9000621111, 9948725373

bahujan bazaar
మీరు కోరుకున్న పుస్తకాలు / ప్రొడక్ట్స్ మీ ఇంటికే వద్దకే చేర్చే ఆన్లైన్ షాపింగ్
To Order Visit : www.bahujanbazaar.in
Contact No. : 8886022523

స్నేహ పెండ్లిపిలుపు
స్నేహ మ్యారేజ్ బ్యూరో
వివరాలకు :
https://snehapellipilupu.com/
9154958315

SNEHA MACS LTD Ph : 040-23233989
“THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED”
Regd. No. TS/ DCO/HYD/MACS/2017?314 Dt 30th May 2017
SNEHA GROUP OF ORGANISATIONS 20
స్నేహ పెన్షన్ స్కీమ్
చేరండి ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోండి
01 జనవరి 2021 నుండి 7 సం॥ల పాటు డిపాజిట్ చేసిన వారికి డబుల్ ఎమౌంట్ ఇవ్వబడును
సంవత్సరానికి 11% వడ్డీ ఇవ్వబడును
మీ డిపాజిట్ లభించే వడ్డీ
రూ. 1,00,000/- రూ. 11,000/-
రూ. 5,00,000/- రూ. 55,000/-
రూ. 10,00,000/- రూ. 1,10,000/-
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు చదువుకు, పెళ్ళికోసం కానుకగా మీ డిపాజిట్ 7 సం॥లకే రెట్టింపు (Double)
డాక్టర్ కె. శివభాగ్యారావు IRS, VRS చైర్మన్
ఎస్. రామకృష్ణ మ్యాక్స్ ప్రెసిడెంట్, సెల్ : 9133312134

కావలెను
స్నేహ గ్రూప్ విజయవాడ, గుంటూరు, వైజాగ్ హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం, ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315

# టీడీపీకి నిజంగా లిట్మస్ టెస్టే..

గుంటూరు, జనవరి 2, ప్రజాపాలన ప్రతినిధి :తెలుగు దేశం పార్టీ భవిష్యత్‌కి 2024 కీలకం కాబోతోంది. 2019లో ఘోర పరాజయం పాలైన తర్వాత ఐదేళ్లుగా చాలా సమస్యలను ఎదుర్కొంది టీడీపీ. అన్నింటిని తట్టుకొని నిలబడి ఇప్పుడు 2024 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని చూస్తోంది. తెలుగుదేశం పార్టీకి గడచిన ఫైవ్ ఇయర్స్‌లో ముందు నాలుగేళ్లు ఒక ఎత్తైతే ఆఖరి ఏడాది మరో ఎత్తు. 2023 ఏడాదిని టీడీపీ ఎప్పటికీ మర్చిపోలేని సంవత్సరంగా మారిపోయింది. గతేడాది చంద్ర బాబు కేసుల్లో ఇరుక్కున్నారు. జైలుకి కూడా వెళ్లి వచ్చారు. వైఎస్ఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలుగుదేశం పార్టీలని పేరున్న లీడర్లంతా కేసులతో సతమతమైన వాళ్లే. అందుకే గతం గతః అన్నట్టు ఈ ఏడాది అయినా మంచి జరగాల్సిన తెలుగుదేశం పార్టీ అగ్రనా యకత్వం తోపాటు కేడర్ కోరుకుంటుంది. తెలుగుదేశం పార్టీకి ఈ ఎన్నికలు కచ్చితంగా జీవన్మరణ సమస్యగా మారిపోయాయి. ఆరునూరైనా గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అందుకే అంది వచ్చిన ఏ అవకాశాన్ని కూడా జారవిడుచుకోకుండా జాగ్రత్త పడుతోందా పార్టీ. ఇప్పటికే జనసేనతో పొత్తు కుర్చుకుంది. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని భారీ వ్యూహాన్ని రచిస్తోంది. ఇప్పటివరకు సోషల్ మీడియా ఇతర మాధ్యమాల ద్వారా జనసేనతో పొత్తుపై పాజిటివ్ వాతావరణం తీసుకొచ్చిన తెలుగుదేశం పార్టీ



దాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలి. ముఖ్యంగా సీట్ల వ్యవహారంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనే చర్చ అందరిలో ఉంది. ఒక వేళ బీజేపీ కూడా కలిసి వస్తే పరిస్థితి ఏంటనే డిస్కషన్ కూడా జరుగుతోంది. సీట్ల విషయంలో జనసేన కేడర్‌కు భారీగా డిమాండ్లు ఉన్నాయి. వాటిని రెండు పార్టీల అధినా యకత్వాలు ఎలా స్వీకరి స్తాయి అనేది కూడా ఆసక్తిగా మారింది. ఓటు ట్రాన్స్‌ఫర్ అనేది కూడా ఇక్కడ మరో ముఖ్యమైన అంశం. సీట్ల విషయంలో ఎలాంటి లుకలుకలు లేకుండా ప్రక్రియ సాగిపోతే ఓటు ట్రాన్స్‌ఫర్ ఈజీగానే జరుగుతుంది. అయితే కొందరు వైసీపీ లీడర్లు మరికొందరు ఇతర పార్టీల్లో ఉన్న నాయకులు, జనసేనవైపు చూస్తున్నారు. ఇలాంటి సందర్భంలో వారికి టికెట్లు ఇవ్వాల్సి వస్తే టీడీపీ ఏం చెప్పనుందో అన్న చర్చ నడుస్తోంది. ఈ మధ్యే జనసేనలో జాయిన్ అయిన వంశీకృష్ణ తనకు కచ్చితంగా టికెట్ వస్తుందని ఆశతో ఉన్నారు. ఇలాంటి వాళ్లు జనసేనలో చాలా మంది జాయిన్ అవుతున్నారు. వారిని ఎలా సర్దుబాటు చేస్తారనేది పెద్ద క్వశ్చన్ మార్క్. ఇది జనసేన సొంత వ్యవహారం అయినప్పటికీ అది టీడీపీపై ఎఫెక్ట్ పడుతుంది. అందుకే ఇది పొత్తుపై ప్రభావం చూపే ఛాన్స్ లేకపోలేదు. అటు టీడీపీలో కూడా 175 నియోజకవర్గాల్లో ఆశావాహులు ఉన్నారు. జనసేనకు ఇచ్చిన టికెట్లలో టీడీపీ వాళ్లను ఎలా శాంతి పరిచి ఓటు షేర్ అయ్యేలా చేస్తారనేది కూడా మిలియన్ డాలర్ల ప్రశ్న. ఇలా ఉభయోకుశలోపరి అన్నట్టు అటు కేడర్‌ను ఇటు లీడర్లను ఒప్పించి పొత్తులపై ముందుకు వెళ్లాల్సి ఉంటుంది. సంక్షేమం పేరుతో అనేక పథకాలు తీసుకొచ్చిన జగన్ అవే తనకు ఓట్ల వర్షం కురిపిస్తాయని నమ్ముతున్నారు. అయితే ఆ ఓటు బ్యాంకును తనవైపునకు తిప్పుకునేలా టీడీపీ అధినేత చంద్రబాబు ఏం చేయబోతున్నారనేది ఇప్పుడున్న వినిపిస్తున్న ప్రశ్న. ఇప్పటికే ఐదు గ్యారంటీల పేరుతో మహిళలకు ఉచిత ప్రయాణం, నెలక 2500 నిధులు ఇవ్వాలని, నాలుగు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని చెబుతున్నారు. మరి ఎన్నిక మ్యానిఫెస్టో ఎలా ఉంటుందనే చర్చ అప్పుడే స్టార్ట్ అయిపోయింది. వీటికితోడు లోకేష్ పాదయాత్ర టైంలో ఇచ్చన హామీలు, స్థానికంగా నియోజకవర్గాల్లో ఉన్న సమస్యలతో మ్యానిఫెస్టో సిద్ధం చేయాలి. ఎన్నికల తర్వాత మ్యానిఫెస్టో పట్టించుకోరన్న అపవాదును దాటుకొని ప్రజల్లో నమ్మకం కలిగించేలా ఎలాంటి వ్యూహంతో వెళ్లాల్సి ఉంటుంది. చంద్రబాబును ఎప్పుడూ లేనంతగా కేసుల వెంటాడుతున్నాయి. గతేడాది నుంచి జైలుకు కూడా వెళ్లాల్సి వచ్చింది. సుమారు రెండు నెలల తర్వాత బెయిల్ వచ్చింది. మిగతా కేసుల్లో ఆయన మెడపై కత్తి వేలాడుతోంది. వచ్చే ఎన్నికల్లో రిజల్ట్స్ ఆధారంగా వీటి కదలిక ఉంటుంది. అందుకే ప్రజలను మెప్పించి అధికారం కైవశం చేసుకోవడం టీడీపీ ముందు ఉన్న లక్ష్యం. ఈ వారం నుంచి ప్రజల్లోకి వెళ్తున్న చంద్రబాబు వాటిని విజయవంతం చేసుకోవడం కూడా ముందు ఉన్న టాస్క్. ఐదు నుంచి ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో సమావేశాలు పెట్టనున్నారు. అదే టైంలో లోకేష్ కూడా జిల్లా పర్యటనకు వెళ్తున్నారు. పాదయాత్రలో కవర్ చేయని నియోజకవర్గాలను టచ్ చేయబోతున్నారు. ఇటు చంద్రబా బు టూర్, మరోవైపు లోకేష్ పర్యట న. రెండింటినీ మేనేజ్ చేసుకొని ప్రజలను మెప్పిండానికి టీడీపీ సర్వశక్తులు పెట్టేస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లోకి షర్మిల ఎంట్రీ ఇస్తున్నారనే ప్రచారం వైఎస్ ఆర్‌సీపీలో ఎంత టెన్షన్ పెడుతోందో తెలుగుదేశం పార్టీకి అంతే తలనొప్పిగా మారబోతోంది. ఒక వేళ షర్మిల కాంగ్రెస్‌లోకి వెళ్తే మాత్రం ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలేందుకు ఛాన్స్ ఉంటుంది. దీన్ని కట్టడి చేయడానికి ప్రతి వ్యూహం ఎలా రచిస్తారనేది ఆసక్తిగా మారుతోంది. ఏపీలో ఇప్పుడు తెలుగుదేశం పార్టీ జనసేనతో పొత్తులో ఉంది. జనసేన బీజేపీతో పొత్తులో ఉంది. ఈ మూడు పార్టీలు కలిసి ఎన్నికలకు వెళ్తాయని ఎప్పటి నుంచో ప్రచారం సాగుతోంది. దీనిపై ఢిల్లీ స్థాయిలో చర్చలు జరుగుతున్నాయని పుకార్లు వినిపిస్తున్నాయి.

## తెదేపా ఆధ్వర్యంలో భవిష్యత్తు గ్యారెంటీ.



నరసాపురం, జనవరి 2 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం మంగళవారం పట్టణంలోని మూడవ వార్డులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని వార్డులోని ఇంటింటికి తిరిగి భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక చేపట్టనున్న పథకాలను ప్రజలకు వివరించారు. భవిష్యత్తుకు గ్యారెంటీ బాండ్లను ప్రజలకు అందజేశారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని రానున్న ఎన్నికలలో ప్రజలు తెలుగుదేశం పార్టీకి ఘనవిజయం చేకూర్చాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటీ కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, కాగితపు ప్రభు, భూపతి బాబ్జి, భూపతి నరేష్ పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీరామ జన్మభూమి అక్షింతల శోభాయాత్ర



కారంపూడి... జనవరి02. ..ప్రజాపాలన... ప్రతినిధి: పట్టణంలోని మంగళవారం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నుండి శ్రీరామ జన్మభూమి అక్షింతల శోభాయాత్ర వైభవపీతంగా జరిగింది విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు చిట్టిప్రోలు నరసింహారావు ఆధ్వర్యంలో మహిళా భక్తులచే కోలాటం ఆడుతూ జైశ్రీరామ్ అనే నినాదంతో సీతారాముల వారి చిత్రపటం పురవీధులలో ఊరేగింపుగా మరియు అయోధ్య నుంచి వచ్చిన అక్షంతలతో శోభాయాత్ర కార్యక్రమం నిర్వహించారు పెద్దలు మహిళలు పిల్లలు అందరు కలిసి అంగరంగ వైభవంగా నిర్వహించారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు హిందూ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీలోకి వంగవీటి..?



విజయవాడ, జనవరి 2 ప్రజాపాలన ప్రతినిధి :వంగవీటి ఈ పేరు కృష్ణా జిల్లాలోనే కాదు యావత్ ఏపీలోనే ఈ కుటుంబానికి మంచి ఫాలోయింగ్ ఉంటుంది. వంగవీటి మోహన రంగ తనయునిగా వంగవీటి రాధాకు మాస్ ఇమేజ్ ఉంది. కమ్మ సామాజికవర్గాన్ని తీవ్రంగా ప్రభావితం చేయగలరన్న ప్రచారం కూడా ఉంది. ఈ నేపథ్యంలో వంగవీటి రాధాను తిరిగి వైసీపీలోకి చేర్చుకునేందుకు జోరుగా చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. రెండు రోజుల క్రితం రాధాతో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి భేటీ అయ్యారు. వైసీపీలోకి తిరిగి రావాలని రాధాను ఆహ్వానించినట్లు తెలుస్తోంది. అయితే ఈ చర్చ తరువాత తన నిర్ణయాన్ని మాత్రం మిథున్ రెడ్డితో పంచుకోలేదు. అంటే చేరతా అన్నట్లా.. లేక చేరనన్నట్లా అన్న సందేహాలు రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేగింది. పార్టీ వీడినప్పటి నుంచి రాధాను తిరిగి ఆహ్వానించేందుకు మాజీ మంత్రి కొడాలి నాని, గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ప్రయత్నం చేశారు. అయితే వీరి మాటలకు అప్పట్లో స్పందించలేదు రాధా. అయితే ఈ సారి వంగవీటి రాధాతో పాటు కాపు సామాజికవేత్త ముద్రగడ పద్మనాభంను కూడా వైసీపీలోకి తీసుకురావాలని భావిస్తున్నారు పార్టీ నేతలు. దీనిపై చర్చలు కూడా జరుగుతున్నాయి. ఆయన పార్టీలో చేరుతారన్న ప్రచారం కూడా జోరుగా జరుగుతోంది. ఈ నేపథ్యంలో రాధా కూడా చేరే అవకాశాలు ఉన్నాయన్న అనుమానం చాలా మందిలో కలుగుతోంది.వంగవీటి రాధా రాజకీయ ప్రస్థానం ఒకసారి చూసినట్లయితే..2004 లో విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తరువాత 2009లో చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యంలో చేరి విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం నుంచి అసెంబ్లీ బరిలో దిగి ఓటమి చవిచూశారు. ఆపై వైసీపీ కండువాకప్పుకుని 2014 ఎన్నికల్లో తిరిగి తూర్పు నియోజకవర్గం నుంచే పోటీ చేశారు. అయితే టీడీపీ అభ్యర్ధి బోండా ఉమామహేశ్వర రావు చేతిలో ఓడిపోయారు. ఇక 2019 ఎన్నికల సమయంలో టీడీపీలో చేరిన రాధా పోటీకి దూరంగా ఉండి.. అప్పటి పార్టీ అభ్యర్థుల ప్రచారంలో పాల్గొన్నారు. మొన్న జరిగిన లోకేష్ పాదయాత్రలో కూడా చురుగ్గా పాల్గొన్నారు. ఈయనకు కృష్ణాజిల్లాలో ఎక్కడ నుంచి పోటీ చేసినా టికెట్ ఇస్తామని హామీ ఇచ్చింది.ఇక ఒకానొక సమయంలో జనసేనలోకి కూడా వెళ్తారన్న వార్తలు వినిపించాయి. నాందెండ్ల మనోహర్.. వంగవీటి రాధాతో చర్చలు జరిగినట్లు ప్రచారం సాగింది. అయితే తాజాగా మిథున్ రెడ్డి వెళ్లి కలవడం రాజకీయంగా కొంత ఆసక్తి నెలకొంది. ఆయన వైసీపీలోకి తిరిగి వస్తారా అన్న అనుమానాలు కూడా ఉన్నాయి. దీనికి కారణం వైసీపీ ఆయనను బయటకు పంపించలేదు. ఆయనే కావాలని వెళ్లిపోయారు. పార్టీ వీడే ముందు కూడా సీఎం జగన్, రాధాకు టీడీపీతో జాగ్రత్తగా ఉండమని సూచించారు. ఈ వార్తలు కూడా అనేక మాధ్యమాల్లో ప్రసారం అయ్యాయి. పైగా గతంలో రాధాపై రెక్కీ నిర్వహించారన్న ప్రచార నేపథ్యంలో కొడాలి నాని జగన్ ను కలిసి రాధాకు భద్రత ఇవ్వాలని కోరారు. దీనికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సీఎం జగన్ గన్ మెన్లను ఇచ్చేందుకు సిద్ధమైంది. అయితే రాధా దీనిని తిరస్కరించారు. తనకు ఎలాంటి భద్రత అవసరం లేదన్నారు. అంటే రాధా పార్టీ వీడినా ఆయనను వెన్నంటే ఉంటూ మంచి చేసే కార్యక్రమాలకు వైసీపీ పూనుకుంది. దీంతో పార్టీతో ఎలాంటి విభేదాలు లేవు.. కేవలం చిన్నపాటి అసంతృప్తే అన్నది స్పష్టం అవుతోంది. దీంతో రాధా వైసీపీలో చేరే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. దీనిపై మాస్ లీడర్ మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధా ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

# 21 నుంచి జనంలోకి జగన్



కడప, జనవరి 2,కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టామో లేదో రాజకీయం కాక రేపుతోంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా పార్టీలు వ్యూహ ప్రతివ్యూహాలతో పొలిటికల్ మైలేజీ పెంచుకునే పనిలో పడ్డారు. అధికార వైఎస్ఆర్‌సీపీ ఒక వైపు, టీడీపీ జనసేన కూటమి మరోవైపు జనం బాట పడుతున్నారు. అభ్యర్థుల ఎంపికను ఒకవైపు ఖరారు చేస్తూనే పార్టీ విజయం కోసం రాష్ట్రపర్యటన చేసేందుకు సీఎం జగన్ ప్లాన్ చేస్తున్నారు. జనవరి 21 నుంచి ఎన్నికల నోటిఫికేషన్ పడే వరకు జనంలో ఉండేందుకు భారీ స్కెచ్ వేస్తున్నారు. దీని కోసం ప్రత్యేక కార్యక్రమం రూపొందిస్తున్నారు. ఇప్పటి వరకు దీని విధివిధానాలపై ఎలాంటి సమాచారం లేకపోయినా పర్యటన ఉంటుందట. సీఎం జగన్ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పార్టీలోని ముఖ్యులు పర్యవేక్షిస్తున్నారు. దీన్ని ఎక్కడ ప్రారంభించి ఎక్కడ ఎండ్ చేయాలనే ఆలోచనలో ఉన్నారు. దీని పేరుపై కూడా కసరత్తు విస్తృతంగా జరుగుతోంది. మరో వారం పది రోజుల్లో ఈ సీఎం టూర్‌పై క్లారిటీ రానుంది. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎంగా బాధ్యతలు చేపట్టిన జగన్ ప్రజలతో మమేకమైంది చాలా తక్కువ. ఏదైనా పథకం నిధుల విడుదల కోసం బటన్ నొక్కడానికి జిల్లాలకు వెళ్లినప్పుడు కొంతమందితో నేరుగా కలిశారు. ఆ టూర్ కూడా భారీ బందోబస్తుతో సాగేది. ప్రజలకేంటీ పార్టీ నేతలకి కూడా కలవడం లేదనే అపవాదు కూడా జగన్‌పై ఉంది. నియోజకవర్గాల అభ్యర్థులను మారుస్తున్నటైంలో కొందరు నేతలు కూడా ఇదే అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. ఏదైనా జిల్లా పర్యటనకు వస్తే కానీ తమకు జగన్ దర్శన భాగ్యం ఉండటం లేదని చెవుల్లు కొరుక్కుంటున్నారు. ప్రతిపక్షాలు కూడా ఆయన పర్యటనలన్నీ పరదాల మాటున జరుగుతున్నాయని సెలెక్టెడ్ పీపుల?ను మాత్రమే కలిసేలా ప్లాన్ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అందుకే ఈ ఆరోపణలు, అపవాదులు తొలగించి ఇప్పుడు నేరుగా జగన్ జిల్లా పర్యటనకు సిద్ధమవుతున్నారు. జనవరి 21 నుంచి నిత్యం జనాల్లో ఉండేలా టూర్ ప్లాన్ చేస్తున్నారు. ఆ సమయంలో సామాన్య ప్రజలకు, పార్టీ లీడర్లకు సమయం ఇచ్చి వారి ఇబ్బందులు తెలుసుకోనున్నారు. కొన్ని సమస్యలు స్పాట్‌లోనే పరిష్కరించబోతున్నారు. కొన్నింటిని లిస్ట్ చేసుకొని తర్వాత పరిష్కరిస్తామనే భరోసాను పార్టీ కేడర్‌కు, ప్రజలకు కలిగించనున్నారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అయోధ్య శ్రీరాముల వారి శోభాయాత్రలి





కారంపూడి...జనవరి02...ప్రజాపాలన... ప్రతినిధి.... పట్టణము లో నీ శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు వారి పిలుపుమేరకు జనవరి 22న శ్రీరామ జన్మభూమి భవ్య మందిర లో రాముల వారి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం అర్చకులు కొమండూరి సత్యనారాయణ ప్రసాదాచార్యులు పూజా కార్యక్రమం నిర్వహించి ఈరోజు మన కారంపూడి పట్టణంలో మండలంలోని ప్రతి గ్రామం నుంచి రామ భక్తజనులు భజన మండలి సభ్యులు మహిళా భక్తులు యువజనులు భక్త మహాశయులు అందరూ పాల్గొని జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అనే నినాదంతో కారంపూడి గ్రామపురవీధులలో అయోధ్య శ్రీరాముల వారి చిత్రపటంతో శోభాయాత్ర నిర్వహించడం జరిగినది మండలంలోని ప్రతి గ్రామం నుంచి వచ్చిన భక్తజన బృందంనకు ఉమ్మడి గుంటూరు జిల్లాల రెవిన్యూ డివిజన్ ఆర్ఎస్ఎస్ కార్యదర్శి జిగురు. ప్రతాప సింహా శాస్త్రి, పల్నాడు ఆర్ఎస్ఎస్ ప్రచార ప్రముక్ ఎల్ .పుల్లారావు, గురజాల ఆర్ఎస్ఎస్ కండ కార్యదర్శి అనంత. నరసింహారావు చేతుల మీదుగా అయోధ్య శ్రీరామ జన్మభూమి అక్షితలు అందజేశారు ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మండల శాఖ అధ్యక్షులు చిట్టిపోలు నరసింహారావు మరియు పరిషత్ సభ్యులు కజం ఆంజనేయులు, శెట్టి హనుమంతరావు, భవిరిశెట్టి రామారావు, వెచ్చ వాసు, కొత్త నరసింహారావు, మద్దు హనుమంతరావు, గణితీ అమరయ్య, కొత్తమాసు బ్రహ్మేశ్వర రావు, గుండా సుబ్బారావు, కొత్త మాసు రామ్మోహన్రావు, వాసవి మహిళా కమిటీ భవనారి అనంతలక్ష్మి మరియు సభ్యులు వాసవి సేవాదళ్ మహిళా కమిటీ గుండా నాగమల్లేశ్వరి మరియు సభ్యులు, మహిళా భక్తులు, వాసవి యువజన సంఘం, భక్తజనులు మండలంలోని అన్ని గ్రామాల నుంచి వచ్చిన భక్తజనులందరికి శోభాయాత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు.


## గడపగడపకు -మన ప్రభుత్వం" కార్యక్రమంలో ఎమ్మె ల్యే మొండితోక జగన్ మోహన్ రావు



కంచికచర్ల జనవరి 2 ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని గనిఆత్కూరు గ్రామంలో గడపగడపకు మ న ప్రభుత్వ కార్యక్రమం స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్రావు నిర్వహించారు ఈ కార్యక్రమంలో భా గంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను ప్రజల కు అందజేసి సమస్యల అడిగి తెలుసుకున్నారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జ గన్మోహన్ రెడ్డిప్రతి ఒక్కరికి మంచి చేయాలనే తలం పుతోనే ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నారన్నారు. వి వక్ష, లంచాలకు తావు లేకుండా పారదర్శక పాలన సా గిస్తున్నారన్నారు మహిళలకు పెద్దపీట వేస్తూ నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే సంక్షేమ పథకాల ద్వారా ఆ ర్థిక లబ్ధిని జమ చేస్తూవారి జీవితాల్లో వెలుగులు నిం పే విధంగా వైయస్ జగన్ పనిచేస్తున్నారన్నారుఈ కా ర్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు మరియు వైయ స్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదిత రులు పాల్గొన్నారు

# సీక్కోలు ఎమ్మెల్యేల్లో గుబులు

శ్రీకాకుళం, జనవరి 2,ప్రజాపాలన ప్రతినిధి :వైసీపీలో సిట్టింగ్ ఎమ్మెల్యేల మార్పు చేర్పులు సిక్కోలు ఎమ్మెల్యేలలో గుబులు పుట్టిస్తోంది. తాడేపల్లి నుంచి ఎప్పుడు ఎవరికి పిలుపు వస్తుందోనన్న టెన్షన్ నెలకొంది. దాదాపు ఐదుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలను, పార్టీ ఇంఛార్జ్ లను మారుస్తారనే ప్రచారంతో ఉత్కంఠ రేగుతోంది.సిక్కోలులో అధికార పార్టీ రాజకీయాలు వేడెక్కాయి. కొత్త ఏడాదిలో అభ్యర్థులపు ప్రకటిస్తారనే ప్రచారం, చాలామంది సిట్టింగ్ లపై వేటు పడుతుందనే ఊహాగానాల మధ్య జిల్లాలో ఎవరెవరి సీట్లు గల్లంతు అవుతాయి అనే చర్చ ఎక్కువైంది. ముఖ్యంగా జిల్లాలో స్పీకర్ తమ్మినేని సీతారాంతో సహా నలుగురు ఎమ్మెల్యేలు, టెక్కలి ఇంఛార్జ్ ని మారుస్తారనే ప్రచారం హీట్ పుట్టిస్తోంది. సిట్టింగ్ ల స్థానంలో కొత్తగా ఎవరొస్తారు అనేది ఆసక్తికరంగా మారింది. జిల్లాలో మంత్రులు ధర్మాన ప్రసాదరావు, సిదిరి అప్పలరాజు, పాలకొండ ఎమ్మెల్యే కళావతి తప్ప మిగిలిన నాయకులు అందరూ డేంజర్ జోన్ లో ఉన్నట్లు వస్తున్న సమాచారంతో హైటెన్షన్ వాతావరణం కనిపిస్తోంది.స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రాతినిధ్యం వహిస్తున్న ఆముదాలవలసలో తీవ్ర వ్యతిరేకత కనిపిస్తోంది. స్పీకర్ పై తిరుగుబాటు చేస్తున్న ఓ వర్గం ఎమ్మెల్యే టికెట్ ఆశతో చురుగ్గా పావులు కదుపుతోంది. జిల్లాలోనే సీనియర్ నేత అయిన సీతారాంని కాదని ఇక్కడ వేరే వారికి పార్టీ బాధ్యతలు అప్పగిస్తుందా? అనే ప్రశ్న తలెత్తుతోంది. స్పీకర్ సీతారాం గెలిచిన నాటి నుంచి ఆముదాలవలసలో పార్టీ మూడు గ్రూపులు ఆరు వర్గాలుగా విడిపోయింది. పార్టీ నేతలు సువ్వారీ గాంధీ,





చింతాడ రవికుమార్, కోటా బ్రదర్స్ తో తమ్మినేనికి అస్సలు పొదగడం లేదు. వీరంతా తమ్మినేనికి సమాంతరంగా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీంతో పార్టీ పెద్దలు ఇక్కడ ప్రత్యామ్నాయ నేతను అన్వేషిస్తోందని అంటున్నారు.ఇక ఆముదాల వలకు ఏమాత్రం తీసిపోని విధంగా ఎచ్చెర్ల నియోజకవర్గంలో పరిస్థితి అగ్గి రాజేస్తోంది. ఇక్కడి ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ పై తీవ్ర వ్యతికేత కనిపిస్తోంది. మళ్లీ ఎమ్మెల్యే టికెట్ ను కిరణ్ కుమార్ కు ఇస్తే తాము పని చేయలేము అని సీనియర్ నేతలు బల్లాడ జనార్దన్ రెడ్డి, జరుగుళ్ల శంకర్, పైడి శ్రీనివాస్, లుకలాపు అప్పలనాయడు తదితర నేతలు బహిరంగగా ప్రకటిస్తున్నారు.ఎమ్మెల్యేపై అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. దీంతో ఈ నియోజకవర్గానికి కొత్త ఇంఛార్జి వస్తాడనే ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావును ఎచ్చర్ల బరిలో దింపేందుకు అధిష్టానం ఆలోచిస్తోంది అనే ప్రచారం కూడా జరుగుతోంది. పాతపట్నం నియోజకవర్గంలోనూ ప్రస్తుత ఎమ్మెల్యే రెడ్డి శాంతికి వ్యతిరేకంగా స్థానిక నేతలు గళం విప్పుతున్నారు. గత ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఎమ్మెల్యే.. నాయకులు, కార్యకర్తలను దూరం పెట్టేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. నియోజకవర్గంలో ఐదు మండలాలు ఉండగా మూడు మండలాల్లోని ఎంపీపీలు, జెడ్పీటీసీ సభ్యులు ఎమ్మెల్యేపై తిరుగుబావుటా జెండా ఎగరేశారు. మళ్లీ ఎమ్మెల్యేగా రెడ్డి శాంతిని కొనసాగిస్తే పని చేసేది లేదని తెగేసి చెప్పేస్తున్నారు. ఇక ఎమ్మెల్యే పీఏలే షాడో ఎమ్మెల్యేలుగా చెలామణి అవుతుండటంతో పరిస్థితి మరింత దిగజారుతోంది.ఎమ్మెల్యే రెడ్డి శాంతిని తప్పించడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీంతో కొత్తూరు ఎంపీపీ లోతుగడ్డ తులసి, తూర్పు కాపు కార్పొరేషన్ ఛైర్మన్ మామిడి శ్రీకాంత్, డీసీసీబీ మాజీ ఛైర్మన్ డోల జగన్ పాతపట్నం టికెట్ కోసం ప్రయత్నిస్తురనే ప్రచారం జరగుతోంది.ఇక వైసీపీకి సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఉన్న నర్సన్నపేట, రాజాంలోనూ మార్పు సూచనలు కనిపిస్తున్నాయి. నర్సన్నపేట ఎమ్మెల్యే, మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాసును ఈసారి శ్రీకాకుళం పార్లమెంటుకు పోటీ చేయించే ఆలోచన చేస్తున్నారని చెబుతున్నారు. ఈ స్థానంలో కృష్ణదాసు కుమారుడు డాక్టర కృష్ణ చైతన్యకు అవకాశం ఇస్తారా? లేదా? అన్నది తేలాల్సి ఉంది.ఇక ప్రస్తుతం విజయనగరం జిల్లాలో ఉన్న రాజాం నియోజకవర్గంలో కూడా మార్పు ప్రచారం జరుగుతోంది. ఎమ్మెల్యే కంబాల జోగులుకు ప్రత్యామ్నాయంగా ఇక్కడ ఎవరికి టికెట్ ఇస్తారనేది ఆసక్తికరంగా మారింది.టీడీపీ ఎమ్మెల్యేలు ఉన్న టెక్కలి, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లో ప్రస్తుత ఇంఛార్జ్ లను మార్చే ఆలోచన కూడా ఉందని చెబుతున్నారు. ఈ రెండు స్థానాల్లో గెలుపు వైసీపీకి ప్రతిష్టాత్మకం. మరో విధంగా చెప్పాలంటే టెక్కలిలో ఏపీ టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడిని ఓడించాలనేది సీఎం జగన్ టార్గెట్. ఇచ్ఛాపురంలో టీడీపీ ఆవిర్భావం తర్వాత ఒక్కసారి తప్ప ఎప్పుడూ ఓడిపోలేదు. దీంతో ఈ రెండు స్థానాల్లో గెలవాలంటే వైసీపీకి సరైన అభ్యర్థులు ఉండాల్సిందే. టెక్కలిలో ఇంఛార్జిగా ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ను తొలుత ప్రకటించారు సీఎం జగన్.టెక్కలిలో అచ్చెన్నను ఓడిస్తాను అని దువ్వాడ కూడా శపథాల మీద శపథాలు చేశారు. కానీ, అనూహ్యంగా ఆయనకు ఇంటి పోరు ఎదురైంది. దువ్వాడ భార్య వాణి ఆయనకు ఎదురు తిరిగి తను ఇంఛార్జిగా బాధ్యతలు తీసుకున్నారు. అదే కాదు రాష్ట్రంలో తాను ప్రకటిస్తున్న తొలి టికెట్ దువ్వాడ వాణియే అంటూ స్వయంగా ప్రకటించారు సీఎం జగన్.అయితే, భార్యభర్తల మధ్య ఇంటి గొడవ రచ్చకెక్కడం, ఒకరంటే మరొకరికి పొసగకపోవడంతో వాణిని కొనసాగిస్తారా? లేదా? అన్న అనుమానం మొదలైంది. టెక్కలి టికెట్ ను గతంలో పోటీ చేసిన తిలక్ తో పాటు ప్రస్తుతం ఈ నియోజకవర్గం ఇంఛార్జ్ గా జెడ్పీ ఛైర్ పర్సన్ పిరియా విజయ భర్త సాయి రాజ్ వ్యవహరిస్తున్నారు. గత ఎన్నికల్లోనూ సాయిరాజ్ పోటీ చేశారు. కానీ ఆయనకు పోటీగా మాజీ ఎమ్మెల్యే నరేశ్ కుమార్ అగర్వాల్, సీనియర్ నేతలు నట్టు రామారావు, నట్టు నరేందర్ టికెట్ ఆశిస్తున్నారు. వీరిలో నరేశ్ కుమార్ అగర్వాల్ అలియాస్ లల్లూ మాత్రమే టీడీపీపై పైచేయి సాధించిన చరిత్ర ఉంది. దీంతో వచ్చే ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వైసీపీ నాయకత్వం ఇచ్ఛాపురం ఇంఛార్జిని మారుస్తుందా? అనే చర్చకు దారితీస్తోంది.మొత్తానికి గత ఎన్నికల్లో 8 చోట్ల గెలిచిన వైసీపీ ఈసారి భారీ మార్పులకు తెరతీసే అవకాశం కనిపిస్తుండటంతో ఎవరికి షాక్ తగులుతుంది? ఎవరికి లక్ వరిస్తుంది? అనేది ఉత్కంఠ రేపుతోంది.

## తిరుమల ఘాట్ రోడ్డులో కారు బోల్తా

తిరుమల ప్రజాపాలన ప్రతినిధి : తిరుమల మొదటి ఘాట్ రోడ్డులో కారు అదుపుతప్పి బోల్తా పడింది. కారు లో తమిళనాడు, కాంచీపురానికి చెందిన ఆనంద్ మురుగన్, మురుగన్ సుబ్బరాజ్ మరో ముగ్గురు కుటుంబసభ్యులు ప్రయాణిస్తున్నారు. మొదటి ఘాట్ రోడ్డు మీదుగా కిందకు దిగుతుండగా 30వ మలుపు వద్ద ప్రమాదం జరిగింది. భక్తులు స్వల్పగాయాలతో బయటపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించారు.

## ప్రభుత్వం పెంచిన 3000 రూపాయలు పెన్షన్ పంపిణీకి సిద్ధం: మున్సిపల్ కమిషనర్ జయరాం



నందిగామ జనవరి2 ప్రజాపాలన ప్రతినిధిరాష్ట్ర ప్రభుత్వం వారు నవరత్నాలలో భాగముగా అందజేస్తు న్న 'వై.యస్.ఆర్ పెన్షన్ కానుక" ఈ జనవరి 2024 మాసము నుండి రూ.3000/- లుగా పెంపుదల చేసి యున్నారు. సదరు పెంచిన మొత్తమును లబ్దిదారుల కు పంపిణీ చేయు కార్యక్రమమును పట్టణ పరిధిలో గల జడ్పి హై స్కూల్ నందు గురువారం స్థానిక శాస నసభ్యులు డా. మొండితోక జగన్మోహన్ రావు చేతుల మీదుగా నిర్వహించబడును. కావున సదరు కార్య క్రమమునకు నందిగామ పురపాలక సంఘ గౌరవ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్స్, కౌన్సిల్ సభ్యులు మరియు కో-ఆప్షన్ మెంటర్లు అందరూ పాల్గొనవలసినదిగా మునిసిపల్ కమిషనర్ జయరాం ఒక ప్రకటనలో కోర డమైనది.

## గుడివాడ మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో ఫేజ్ వైద్య శిబిరాలు



గుడివాడ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష రెండో ఫేజ్ వైద్య శిబిరాని మంగళవారం గుడివాడ మండలంలో బొమ్ములూరులో ప్రజా ప్రతినిధులు అధికారులతో కలసి ఎంపిపి గద్దే పుష్పరాణి ప్రారభించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్- 2 కార్యక్రమం నేటి నుండి మండలంలోని గ్రామాల వారిగా జరిగే జగనన్న సురక్ష వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం వైద్య చికిత్సలు చేయించుకున్న వారికి, అధికారులు ప్రజాప్రతినిధులు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో వెంకటరమణ, జడ్పిటిసి గోళ్ల రామకృష్ణ, నాయకులు, ప్రభుత్వ వైద్యులు, ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# విశాఖ సీటు కోసం ఖర్చీఫ్...



విశాఖపట్టణం, జనవరి 2, ఏపీలోని 25 ఎంపీ సీట్లలో విశాఖ సీటుకు ఉండే క్రేజు మోజు నెక్స్ట్ లెవెల్. ఇక్కడ నుంచి పోటీ చేయడానికి రాజకీయ నేతలు తహతహలాడుతుంటారు. అందులోనూ వలస పక్షులదే ఇక్కడ హవా. ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లను కలిగి ఉన్న ఈ నియోజకవర్గంలో మొత్తం 17 లక్షల ఓట్లు ఉన్నాయి. విశాఖ నగరంలోని నార్త్, సౌత్, ఈస్ట్, వెస్ట్ నియోజకవర్గాలతో పాటు గాజువాక, భీమిలి, ఎస్ కోట నియోజకవర్గాలతో కలిసి ఉండే విశాఖ లోక్‌సభ సీటులో స్థానికేతరులదే పెత్తనం. ఏపీలో ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ?.టీడీపీ, జనసేనలతో బీజేపీ పొత్తు పెట్టుకుంటే విశాఖ ఎంపీ సీటులో ఎవరు పోటీ చేస్తారనే ఆసక్తికర చర్చ జరుగుతోంది. 2009 దాకా ఇక్కడ కాంగ్రెస్ హవా సాగింది. తర్వాత 2014లో టీడీపీ, జనసేన మద్దతుతో బీజేపీ అభ్యర్థి ఎంపీగా గెలిచారు. 2019లో ఈ సీటును వైసీపీ దక్కించుకుంది.విశాఖలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు ఎక్కువగా ఉండడం, నేవీ, పోర్ట్, స్టీల్ ప్లాంట్ , బీహెచ్ఈఎల్ లాంటి సంస్థలలో ఉత్తరాది రాష్ట్రాల వాళ్లు ఎక్కువగా ఉండడం, కాస్మోపాలిటన్ సిటీ కూడా కావడంతో ఇక్కడ నుంచి పోటీకి బీజేపీ ఆసక్తి చూపుతోంది. ఒక వేళ టీడీపీ, జనసేనలతో బీజేపీ పొత్తు కుదుర్చుకుంటే ఆ పార్టీకి విశాఖ ఎంపీ సీటు కేటాయిస్తారంటున్నారు. ఇక్కడ టీడీపీ, జనసేనకు బలమైన ఓటు బ్యాంక్ ఉంది. దీంతో ఈసారి విశాఖ నుంచి పోటీ చేయడానికి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి సిద్ధమవుతున్నట్టు సంకేతాలు ఇస్తున్నారు. గతంలో విశాఖ ఎంపీగా, కేంద్ర మంత్రిగా పని చేసి ఉండడంతో ఇక్కడ నుంచి మరోసారి బరిలో దిగాలని పురంధేశ్వరి చూస్తున్నారటఇక బీజేపీకి చెందిన రాజ్యసభ ఎంపీలు జీవీఎల్ నరసింహారావు, సీఎం రమేష్‌లు కూడా విశాఖ కుర్చీలో కర్చీపులు వేశారని చెబుతున్నారు. త్వరలో వాళ్ల రాజ్యసభ పదవీ కాలం ముగుస్తూ ఉండడం, మళ్లీ వచ్చే అవకాశాలు దాదాపు లేకపోవడం తో ఇద్దరూ విశాఖ పార్లమెంట్ నుంచి లోక్ సభకు వెళ్లాలన్న ఆలోచనలో ఇప్పటికే తమ ప్రయత్నాలను ప్రారంభించారు. ముఖ్యంగా సీఎం రమేష్ విశాఖ నుంచి పోటీకి ఎక్కువగా మక్కువ చూపుతున్నారట. టీడీపీ సహకారం, ఆర్థిక బలం ఉన్న నేత కావడం, వెలమ సామాజిక వర్గానికి విశాఖలో పట్టు ఉండడం తనకు కలిసి వస్తాయని ఆయన భావిస్తున్నారు. దీనికితోడు వీలైనప్పుడలా విశాఖకు వచ్చి పార్టీ శ్రేణులతో మమేకం అవుతున్నారు.ఇక బీజేపీకి చెందిన మరో ఎంపీ జీవీఎల్ నరసింహారావు అయితే దాదాపు ఏడాదిన్నరగా విశాఖనే తన కార్యక్షేత్రంగా మార్చుకుని పని చేస్తున్నారు. టార్గెట్ విశాఖ ఎంపీ సీటు అంటున్నారట. దీనికోసం నగరంలోని దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం చూపిస్తూ నగర పౌరుల మన్ననలు పొందుతున్నారుట. బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన జీవీఎల్?. అనేక బీసీ కులాలకు ఓబీసీలుగా గుర్తింపు ఇవ్వడం దగ్గర నుంచి తూర్పు కాపులకి బీసీ రిజర్వేషన్ అంశంపై ఉన్న అభ్యంతరాల పరిశీలన, వారికి ధృవీకరణ పత్రాల జారీ లాంటి అవసరమైన చర్యలు చేపట్టారు. కేంద్ర ప్రభుత్వ పరిశ్రమల ఏర్పాటుతో దశాబ్దాల క్రితం రహదారులు మూసుకుపోయిన అనేక గ్రామాలకు రహదారుల సౌకర్యం కల్పించి గ్రామీణ ప్రాంతాల్లో బలం పెంచుకుంటున్నారు. ఇక ప్రతి ఎంపీ?ఒక లోక్‌సభ సీటులో పనిచేయాలన్న బీజేపీ ఫార్ములా ప్రకారం విశాఖను కార్యక్షేత్రంగా ఎంచుకుని పని చేస్తున్నారు.బీజేపీ నుంచి పురంధేశ్వరి, జీవీఎల్, సీఎం రమేష్‌లు?విశాఖ కుర్చీలో కర్చీఫ్ వేస్తే?టీడీపీ నేతలు కూడా ఇక్కడ్నించి పోటీకి సై అంటున్నారు. 2019 ఎంపీ ఎన్నికల్లో కేవలం 4 వేల ఓట్ల తేడాతో ఓడిపోయిన టీడీపీ అభ్యర్థి భరత్?విశాఖ పార్లమెంటు నియోజకవర్గాన్నే నమ్ముకుని రాజకీయాలు కొనసాగిస్తున్నారు. మరోవైపు పార్లమెంటుకు తప్ప అసెంబ్లీకి పోటీ చేయకూడదన్న నిర్ణయం తీసుకున్నారట భరత్. ఒకవేళ పొత్తులో భాగంగా విశాఖ సీటును బీజేపీకి కేటాయిస్తే భరత్ రాజకీయ భవిష్యత్ ఏంటి అనే చర్చ కూడా జరుగుతోంది

# టీడీపీ గ్రూప్ పాలిటిక్స్ మరోసారి బహిర్గతం

విజయవాడ, జనవరి 2,ప్రజాపాలన ప్రతినిధి : ఎంపీ కేశినేని నాని సంచలన వ్యాఖ్యలు చేశారు. నీతి, నిజాయితీపరులే రాజకీయాల్లోకి రావాలన్నారు. సంపాదన కోసం కొంతమంది రాజకీయాల్లోకి రావడం ఫ్యాషన్ గా మారిందన్నారు. తాను ఎవరినీ దోచునోను, ఎవరినీ దోచుకోనివ్వను అని తేల్చి చెప్పారు కేశినేని నాని. అందుకే తనపై అక్రమా ర్కులు వ్యతిరేక ప్రచారం చేస్తున్నా రని ఆరోపి ంచారు.విజయవాడ వెస్ట్ నుంచి తన కూతురు శ్వేత పోటీ చేస్తుందన్న ప్రచారం జరుగుతోం దని, అది అవాస్తవం అన్నారు. తాను కానీ, తన కుటుంబసభ్యులు కానీ ఎవరూ పోటీ చేయరని కేశినేని నాని స్పష్టం చేశారు. విజయవాడలో అవినీతి, అక్రమార్కులను సహించేది లేదన్నారు. కొన్ని కబంధహస్తాల నుంచి విజయవాడ వెస్ట్ నియోజకవర్గాన్ని కాపాడాలని కేశినేని నాని అన్నారు. పశ్చిమ నియోజకవర్గ ఓటర్లు మంచి వ్యక్తిని ఎన్నుకుంటారని కేశినేని నాని వ్యాఖ్యానించారు.విజయవాడలో టీడీపీ గ్రూప్ పాలిటిక్స్ మరోసారి బహిర్గతం అయ్యాయి. నూతన సంవత్సరం కార్యక్రమాల్లో భాగంగా విబేధాలు మరోసారి తెరపైకి వచ్చాయి. కేశినేని నాని బ్రదర్స్ మధ్య వివాదం అందరికీ తెలిసిందే. పార్లమెంటు పరిధిలో రెండు గ్రూపులుగా విడిపోయారు. కేశినేని నాని, కేశినేని చిన్ని వర్గాలుగా పార్లమెంటు పరిధి మొత్తం విడిపోయింది. ఈరోజు విజయవాడ వెస్ట్ నియోజకవర్గానికి చెందిన కీలక నేతల సమావేశంలో కేశినేని నాని సంచలన వ్యాఖ్యలు చేశారు.ఆయన వ్యాఖ్యలు సొంత పార్టీలోని ప్రత్యర్థులను టార్గెట్ చేసి చేసినట్లుగా తెలుస్తోంది. విజయవాడ పార్లమెంటుకు నేను కాపలా కుక్కని అని కేశినేని నాని అన్నారు. దోచుకు తినాలని కొందరు చూస్తున్నారు, కాల్ మనీ వ్యాపారులు అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పార్టీలోని ప్రత్యర్థులను దృష్టిలో పెట్టుకునే నానీ ఈ కామెంట్స్ చేశారనే ప్రచారం పార్టీ వర్గాల్లో జరుగుతోంది.విజయవాడ వెస్ట్ నియోజకవర్గంలో మొదటి నుంచి కూడా గ్రూప్ పాలిటిక్స్ ఎక్కువగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో తన ఫాలోవర్ ఎంఎస్ బేగ్ కు ఎట్టి పరిస్థితుల్లో టికెట్ ఇప్పించి తీరతానని కేశినేని నాని అం టున్నారు. విజయవాడ వెస్ట్ మైనార్టీలకు చెందిన సీటు అంటున్నారు ఆయన. నేను కానీ, మా అమ్మాయి కానీ వెస్ట్ లో పోటీ చేసేది లేదన్నారు.అయితే, మా కుటుంబసభ్యులు అక్కడి నుంచి పోటీ చేస్తారని కొంతమంది ప్రచారం చేస్తున్నారని కేశినేని నాని మండిపడ్డారు. విజయవాడ వెస్ట్ నియోజకవర్గాన్ని అసాంఘిక శక్తుల చేతుల్లోకి వెళ్లనివ్వనని, ఎట్టి పరిస్థితుల్లో మైనార్టీ వర్గాలకు చెందుతుందని, ఎంఎస్ బేగ్ కే టికెట్ ఇప్పిస్తాననే వ్యాఖ్యలు చేశారు కేశినేని నాని. జగ్గయ్యపేట గురించి కూడా కేశినేని నాని వ్యాఖ్యలు చేశారు. జగ్గయ్యపేటలో మైనింగ్ ను దోచుకునేందుకు కొంతమంది తయారవుతున్నారని ఆరో పించారుటీడీపీలో సీట్ల కేటాయింపుపై చంద్రబాబు కసరత్తు తుదిదశకు చేరుకుంది. ఈ క్రమంలో కేశినేని నాని, చిన్ని వర్గాలు యాక్టివ్ అయ్యాయి. తమ వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఈ నేపథ్యంలోనే కొంత కఠినమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. మొన్న కూడా కేశినేని నాని నారా లోకేశ్ ను కలిశారు. విజయవాడ పార్లమెంటుపై ఓ నిర్ణయం తీసుకోబోతున్న తరుణంలో కేశినేని నాని వ్యాఖ్యలు పార్టీలో చర్చకు దారితీశాయి. అదే విధంగా పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఇంఛార్జ్ ల విషయంలోనూ కేశినేని నాని కొంత వ్యతిరేకిస్తున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ అధినేత కూడా దీనికి సంబంధించిన ఫైనల్ డిస్కషన్స్ లో ఉన్నారు. సీట్ల కేటాయింపుపై చంద్రబాబు ఒక నిర్ణయానికి వచ్చే సమయం ఆసన్నమైంది.

ఈ నేపథ్యంలోనే కేశినేని నాని ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారు అని ప్రత్యర్థులు చెబుతున్నారు. మొత్తంగా విజయవాడలో జరుగుతున్న పరిణామాలు పార్టీ హైకమాండ్ కు తలనొప్పిగా మారాయి.

## నూజివీడులో కుటుంబ కలహాలు నేపథ్యంలో గృహిణి ఆత్మహత్య

నూజివీడు, జనవరి 02, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు పట్టణంలోని నెహ్రూ పేటకు చెందిన గృహిణి బాపట్ల ఉషా కిరణ్మయి(35) సోమవారం రాత్రి ఫ్యానుకు ఉరివేసుకొని మృతి చెందింది. కుటుంబ కలహాల నేపథ్యంలో ఆత్మహత్య చేసుకున్నట్లు బంధువులు తెలియజేస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని పరిశీలించి, కేసు నమోదు చేసే దర్యాప్తు చేపట్టారు. ఈ సంఘటన పట్టణంలో తీవ్ర విషాదాన్ని నింపింది. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులు ఉన్నారు.

## జనవరి 3 నుండి జగనన్న ఆరోగ్య సురక్ష-2 : కమిషనర్ హరిత ఐఏఎస్

తిరుపతి నగరం: ప్రజాపాలన ప్రతినిధి:జనవరి 3 నుండి జూన్ 30 వరకు రెండవదశ జగనన్న ఆరోగ్య సురక్ష జరుగుతుందని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని దాదాపు 90% గృహాలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందని, అందులో భాగంగా ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధించటం కోసం మన రాష్ట్ర ప్రభుత్వము జగనన్నఆరోగ్య సురక్ష - 2 పేరుతో ప్రజాహిత కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.

